ఆయుర్వేదాచార్య
శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రిగారి
పూర్ణచంద్రోదయం
తులం 1-కి రు. 20-0-0
(బంగారు భస్మం విడిగా యివ్వబడును.)
వసంతకుసుమాకరం
తులం 1 కి రు. 25/- 800 విధములగు
ఆయుర్వేదౌషధములు దొరకును.
ఆంధ్రరత్న ఆయుర్వేదనిలయం,
బ్రాడీపేట — గుంటూరు.

ఆంధ్రపత్రిక.

316804

అమ్మకమునకు సిద్ధముగానున్నది.
35 H P. ఫీల్డింగు గ్యాసుఇంజను, మంచి ఆర్డరులో యున్నది. వలయువారు వ్రాయవచ్చును. లేదా నేరుగా వచ్చి చూచి ఏర్పాటు చేసుకొనవచ్చును.
అయితా చినవెంగయ్య,
సూళ్లూరుపేట. (నెల్లూరుజిల్లా)

The Andhra Patrika, Madras, } Regd No. 1118. Vol. 34 No. 29 SATURDAY 3rd May 1947 వెల ఒకఅణా {Founder: K. Nageswara Rao

"మా జాయింటు విజ్ఞాపన ప్రయోజనం ఆచరణలో పూర్తిగా భగ్నమైపోయింది"

విజ్ఞాపన కారకులైన జిన్నా, వైస్రాయి గౌరవానికి భంగం కలిగిందని గాంధిజీ అభిప్రాయం

'తన అనుచరులు తనమాటవినడంలేదనిలీగ్ అధ్యక్షుడనడానికివీల్లేదు'

న్యూఢిల్లీ, మే 1: "సమష్టి విజ్ఞాపనా ప్రయోజనము ఆచరణలో సంపూర్ణముగా భగ్నము అయిపోయినట్లు కనపడుతూ ఉంది." అని గాంధీమహాత్ముడు ఈరోజు సాయంత్రము ప్రార్థన సభలో ఉపన్యసిస్తూ చెప్పినాడు.

"సరిహద్దురాష్ట్రములోనూ పంజాబులోనూ యింకా యితర ప్రాంతాలలోనూ సాగుతూ ఉన్న దౌర్జన్యాన్నిగురించి ఆ విజ్ఞాపనము చేయడము అయింది. యుక్తివాతుర్యానికి కాకుండా ఆయుధాలకు బ్రిటిషుప్రభుత్వము లొంగిపోవలసి వస్తున్నదా అనిపిస్తూ ఉంది ఆ విజ్ఞాపనములో దస్కతులుపెట్టిన ఉభయులున్నూ ఆ విజ్ఞాపనలో ఉన్న వాక్యాల అర్థము సంపూర్ణముగా గమనించనప్పుడు ఆ విజ్ఞాపనను ప్రకటించిన ప్రయోజనము ఏమిటో తెలియడములేదు. ఈ విషయములో బ్రిటిషువారి తెలివితేటలను ఆశంకించవలసివస్తూఉంది"అనిన్నీ గాంధీమహాత్ముడు చెప్పినాడు.

ఈరోజు సాయింత్రం ప్రార్థన సభకు హాజరాతముగా సాగింది అంత నెమ్మదిగా అంత నిశ్శబ్దముగా సభికులు ప్రవర్తించినందుకు గాంధీ మహాత్ముడు సభాసదులను మెచ్చుకొన్నాడు.

ప్రార్థన అయిపోయిన తరువాత గాంధి మహాత్ముడు ఉపన్యసిస్తూ ఢిల్లీ నుంచి పొట్నా వెళ్ళినపుడు రైలు స్టేషనులలో చడీచప్పుడు లేకుండా నిశ్శబ్దముగా ఉంద నిన్నీ ఢిల్లీ ప్రార్థనసభల ప్రశాంతత దారి పొడుగునా వ్యాప్తమయిందా అని అనిపించిందనిన్నీ బీహారు రాష్ట్రానికి జన సమూహమూ కోలాహలమూ చెలరేగిందనిన్నీ చెప్పినాడు. తతఫా పొట్నానుంచి ఢిల్లీ వస్తూవుంటే ప్రజలు అడివరకటి పొరపాటు మరిచిపోయి గుమిగూడి దారి పొడుగునా కేకలు వేసినారనిన్నీ ఆ నినాదాల మహాధ్వనికి తామతాళుకోలేనంత సంగతి వారు గమనించలేదనిన్నీ, గాంధి మహాత్ముడు చెపుతూ కాంగ్రెస్ ప్రచారకులు దేశము అంతటా క్రమశిక్షణాన్ని గురించి ప్రచారము చేయవలెనని చెప్పినాడు.

"సరిహద్దు రాష్ట్రములోనూ పంజాబులోనూ ఇంకా ఇతర ప్రదేశాలలో దౌర్జన్యము చెలరేగింది. ఆ దౌర్జన్యము ఇంకా సాగుతూనే వుంది. రాజకీయ లక్ష్యసిద్ధికి దేశమంతటా ప్రశాంతముగా ఉండవలెననీ దౌర్జన్యము, పాశవపద్ధతియన్నూ పనికిరాదనిన్నీ జిన్నా యన్నూ నేనున్నూ సమష్టిగా విజ్ఞాపనము చేసినప్పటికిన్నీ ఎందుకు యింకా దౌర్జన్యము సాగుతూఉందని ప్రజలు ప్రశ్నించవచ్చును. ఆవిజ్ఞాపనా ప్రయోజనము ఆచరణలో సంపూర్ణముగా భగ్నము అయినట్లు కనిపిస్తూఉంది. ఆవిజ్ఞాపనకు

2 వ పేజీ చూడుడు

అస్పృశ్యతను రద్దుచేయు తీర్మానము

అమెరికన్ పత్రికల హర్షము

నూయార్కు, మే, 1: "యుద్ధానంతర ప్రపంచము అంధకార బంధురమైయున్నట్లు కనిపించవచ్చును. కాని యీ అంధకారములో అప్పుడప్పుడు మెరుపు తీగెలు కనిపించుచున్నవి. అస్పృశ్యతను రద్దుచేయ భారత ప్రజాప్రతినిధి పరిషత్తు గానించిన నిర్ణయము వీటిలో నొకటి. దేశమునకు గొప్ప కళంకం దెచ్చువానిలో అస్పృశ్యత యొకటని హిందూనాయకులు గ్రహించుచున్నారని, దాని తొలగింపఏదో కొంతకృషి చేయుచున్నారని అడిగూచించుచున్నది." అని న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూన్ పత్రిక నేడు సంపాదకీయంలో వ్రాసెను. న్యూయార్కు టైమ్సు పత్రిక యిట్లు వ్రాసెను: "ఈ ప్రతివాదనమును ప్రజాప్రతినిధి పరిషత్తువారు ఆమోదించి ఏ దేశము ఎన్నడు చేయనంత తీవ్ర అంతరంగిక సంస్కరణము గావించిరి. అనాదినుండి వచ్చుచున్న ఈ మచ్చను రూపుమాపు శాసనము ఈ రోజులలో మనము భారి సత్యమునుగుర్తుచేయుటకును, రష్యావారు బానిసలను స్వేచ్ఛ యొసంగుటకును ఈదు వచ్చుచున్నది.

అమెరికన్లకు గ్రేడి ఉద్బోధ

'భారత సమస్య, భారతసమస్య విషయమై అమెరికా సంస్థానములు అవలంబించు విధానము విశాలతరములైన అంతర్జాతీయ సమస్యలలో నంతర్భాగమైయున్నది. అని న్యూఢిల్లీలో ప్రథమ అమెరికన్ గాయకబారిగా నియమింపబడిన హెన్రీ గ్రేడీగారు నూతనముగా స్థాపింపబడిన ప్రపంచ వ్యవహారాల సంఘములో ఉపన్యసించుచు చెప్పిరి. అమెరికనులు అవగాహనము చేసుకొనవలెనని, అమెరికనులకు యితర దేశముల విషయమై పరిజ్ఞానమున్న యెడల విదేశముల యందలి అమెరికా ప్రతినిధుల పని సులభగునని ఆయన చెప్పిరి.

సిమ్లాలో వచ్చేనెల రౌండ్‌టేబుల్ సభ

సింధుకాంగ్రెస్ అధ్యక్షుని ప్రకటన

షోలాపూర్, మే 1 వైస్రాయి మే నెల మధ్యలో సిమ్లాలో బహుశా రౌండ్ టేబుల్ సమావేశాన్ని జరుపుతారు. ప్రముఖ రాజకీయ నాయకులను ఆ సమావేశంలో కలుసుకొని, మే 16 వ తేదీనాటి బ్రిటిష్ అమాత్య వర్గకాను సారంగా ఒక పరిష్కారమార్గాన్ని సాధించడానికి రాజప్రతినిధి ప్రయత్నిస్తాడు. ఈ విషయాన్ని సింధు రాష్ట్రి కాంగ్రెస్ అధ్యక్షుడు డా॥ చోయిత్‌రాం గిద్వానీగారు తెలియజేస్తున్నారు. వీరు ఇప్పుడే ఢిల్లీనుంచి తిరిగి వస్తున్నారు

బెంగాల్, పంజాబు రాష్ట్రాలలో అల్పసంఖ్యాకులు ముస్లింలీగర్ల కార్యకలాపాలను సహించి వూరుకోవడం దుస్తరంగా పరిణమించిన్నందువల్ల రాష్ట్రి విభజన జరిగి తీరవలసిందేనని నిర్ణయించుకున్నట్లుకూడా గిద్వానీగా రంటున్నారు

చేనేత కార్మికుల సత్యాగ్రహ సంకల్పం

మజూరి నిర్ణయంలో ప్రభుత్వ విధానంపట్ల తీవ్ర అసమ్మతి

బెజవాడ సభ తీర్మానం

[ఆంధ్రపత్రిక విలేఖరి]

బెజవాడ, మే 2 చెన్నరాష్ట్రి చేనేత కార్మికుల కాంగ్రెస్ మహాసభ అసాధారణ సమావేశం ఇక్కడ దామెర్ల రమాకాంతారావుగారి అధ్యక్షతకింద నిన్నా, మొన్నా రెండురోజులపాటు జరిగింది. చేనేత కార్మికుల మజూరీ నిర్ణయం విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంమీద తీవ్రమైన చర్చ సాగించారు. ప్రభుత్వ విధానాన్ని ప్రతిఘటిస్తూ సత్యాగ్రహం సాగించడానికి దీర్ఘతీర్మానాన్ని చేశారు.

కాంగ్రెస్ నిర్మాణ కార్యక్రమంలో ఖాదీపరిశ్రమాభివృద్ధి ప్రధానమైన అంశమనీ, గాంధిజీకి ఖద్దరుపరిశ్రమ ప్రాణప్రదమైన, అతి పవిత్రమైన అంశమనీ ఇప్పుడు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం కాంగ్రెస్ సూత్రాలనే సమూలంగా ఛేదిస్తున్నదనీ చేనేతకార్మికులు ఈ తీర్మానంలో హెచ్చరిక చేశారు.

చేనేతకార్మికుల మజూరీ కంట్రోల్ చేయబూనుకోవడం కార్మికుల క్షేమానికి భంగకరమనీ, చేనేతపరిశ్రమకే అనర్థదాయకమనీకూడా ఇందులో తెలియజేశారు.

చెన్నరాష్ట్రి చేనేతకార్మికుల కాంగ్రె

(2 వ పేజీ చూడుడు)

బెంగాల్ విభజనపై గాంధిజీ వైఖరి మారిన సూచన

మే 12-వ తేదీవరకూ ఢిల్లీలో మహాత్ముని మకాం

వారంరోజులలో వైస్రాయి తనపథకాన్ని ప్రకటించవచ్చు

న్యూఢిల్లీ, మే 1: కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో బెంగాల్ విభజన సమస్యకు సభ్యులు అధిక ప్రాధాన్యం ఇచ్చి చర్చిస్తున్నట్లు కాంగ్రెసు హైకమాండుకు సన్నిహితులైన హరిద్వారా తెలుస్తున్నది. బెంగాల్ విభజనకు సమ్మతిస్తు పర్యవసానంగా హైకమాండు తీర్మానిస్తుందనే స్పష్టంగా కనిపిస్తున్నది.

ఈ సమస్యపట్ల గాంధిజీవైఖరి కూడా పూర్తిగా మారిపోయినట్లు తోస్తున్నది. కమిటీ తీర్మానం చేయదలిస్తే మహాత్ముడు అడ్డుపడడు.

కాంగ్రెస్ కార్యవర్గసమావేశం వైస్రాయిపథకం ప్రకటితమయేవరకూ జరగవచ్చునని నమ్మకంగా తెలియవస్తున్నది. గాంధిజీ ఢిల్లీలో మే 12 వ తేదీవరకూ వుండవచ్చు. దీన్నిబట్టి వైస్రాయి ప్రకటన మే 10 వ తేదీ ప్రాంతాన వెలువడవచ్చునన్నమాట.

డా॥ బి. సి. రాయ్‌గారు నేడు గాంధిజీతో దాదాపు గంటసేపు సంభాషించారు. బెంగాలురాష్ట్రి విభజన ఆవశ్యకతను రాయ్‌గారు గాంధిజీకి బాగా నచ్చచెప్పినట్లు తెలుస్తున్నది. (యు. ప్రె.)

వైస్రాయి-జిన్నా సంభాషణ

గాంధిజీ శనివారంనాడు కలుసుకుంటాడు

న్యూఢిల్లీ, మే 2 ఈరోజు సాయంత్రం లోపుగా జిన్నా వైస్రాయిని కలుసుకొని సంప్రతించబోతున్నారని తెలుస్తున్నది. గాంధిజీ రాజప్రతినిధిని ఈరోజు కలుసుకోవడంలేదు; రేపు కలుసుకొని మాట్లాడుతారు.

గాంధిజీతో నెహ్రూ రాజేన్‌బాబుల గోష్ఠి

న్యూఢిల్లీ, మే 2 నెహ్రూ, కృష్ణ మీనన్‌గారలు ఈరోజు మధ్యాహ్నం గాంధిజీని దర్శించారు. ఉదయం డా॥ రాజేంద్రప్రసాద్‌గారు మహాత్ముని కలుసుకొని 45 నిమిషాలసేపు మాట్లాడారు.

సరిహద్దు రాష్ట్రంలో సెక్షన్ 93 పరిపాలన

వైస్రాయి నిర్ణయం

[ఆంధ్రపత్రిక విలేఖరి]

న్యూఢిల్లీ, మే 2: సరిహద్దు రాష్ట్రంలో 93 వ సెక్షను పరిపాలనను అమలు జరుపడానికి వైస్రాయి లార్డు మౌంట్ బాటన్ నిర్ణయించుకొన్నట్లు తెలుస్తున్నది.

సరిహద్దు కాంగ్రెస్ నాయకుల చర్చలు

పెషావర్, మే 1 వైస్రాయి పర్యటన ఫలితంగా తమ రాష్ట్రంలో ఏర్పడిన పరిస్థితిని గురించి సరిహద్దురాష్ట్రి కాంగ్రెస్ ప్రముఖులు సమాలోచన ప్రారంభించారు. వైస్రాయితో తాము జరిపిన సంభాషణల సారాన్ని ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌గారికి తెలియజేసేటందుకు మెహర్‌చంద్ ఖన్నా, క్యాజీ అట్టావుల్లాగారలు రెడ్ షర్టు కేంద్రమైన సర్దార్ యాబ్‌కు నిన్న వెళ్లారు. గఫార్ ఖాన్‌గారు ఈ సాయంత్రం పెషావర్‌కు వచ్చారు. వారు రాగానే నల్గురు మంత్రులూ వెళ్లి కలుసుకున్నారు.

చైనాలో 8 లక్షల కమ్యూనిస్టు సేన

నాంకింగు, మే 1: 8 లక్షల 20 వేల కమ్యూనిస్టు సేన ప్రభుత్వపక్షసేనతో ఇప్పుడు యుద్ధము చేయుచున్నదని చైనా ప్రభుత్వ సైనికశాఖామంత్రి ప్రకటించెను.

కమ్యూనిస్టు సేనలు సంఖ్యలో అత్యధికంగా ఉండుటవల్ల ప్రారంభదశలో కొంత ముందంజవేయుట సంభవించెను. పాన్సీ పరగణాలోనే కమ్యూనిస్టు సేనలు కొంత విజయమును పొందగల్గెను. కాని మిగిలిన ప్రాంతాలలో ప్రభుత్వ సేనలే గెల్చుకొందుచున్నవని చెప్పిరి.

పంజాబ్, బెంగాల్ రాష్ట్ర విభజనపై కాంగ్రెసు కార్యవర్గ చర్చ

గురువారంరాత్రి ఢిల్లీలో దాదాపు ఆరుగంటల సమావేశము

[అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్]

న్యూఢిల్లీ, మే 1 కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం ఈ రోజు సాయంత్రం హరిజన వాడలో జరిగినప్పుడు, దాదాపు 5 గంటల 45 నిమిషాల సేపు చర్చ జరిపాడు ఏయేవిషయాలను చర్చించిందీ అతి గోప్యముగా వుంచుతున్నాడు.

కాంగ్రెస్ కార్యవర్గానికి సన్నిహితుడై సంచరిస్తున్న ఒక వ్యక్తి కార్యవర్గ సమావేశం సాయంత్రము 3 గంటలకు ప్రారంభమై, రాత్రి 9.45 గంటలకు (కొంత విరామంతో) నేటికి సమావేశాన్ని విరమించిందనీ, మొత్తం 4 లేక 5 పర్యాయాలు ఈ విధంగా ఇకమీద సమావేశం కావలసి వుంటుందనీ సూచిస్తున్నాడు. ఈ రోజు సమావేశంలో బెంగాల్, పంజాబు రాష్ట్రాల విభజన సమస్యపై చర్చకు ఉపక్రమించినట్లు కూడా ఇదే వ్యక్తి తెలియజేస్తున్నాడు బెంగాల్, పంజాబు రాష్ట్రాల విభజనకు లీగు ఒప్పుకుంటేనే, భారతదేశ విభజనకు కాంగ్రెస్ ఒప్పుకోవాలిగాని, లేకపోతే ఒప్పుకోకూడదనేఅభిప్రాయం కార్యవర్గసభ్యులకున్నట్లు కనిపిస్తున్నది. కార్యవర్గం తిరిగి రేపు సాయంత్రం 3 గంటలకు సమావేశమవుతుంది

సమావేశ ధోరణి

గాంధీమహాత్ముడున్నూ ఆచార్య కృపలానియున్నూ ఇంకా ఇతర కాంగ్రెసు నాయకులున్నూ కింపటినూసములో రాజప్రతినిధితో ఆయా విషయాలు చర్చించినారు. ఆ తరువాత దేశములోవచ్చిన మార్పులనుగురించి అందులో ప్రత్యేకముగా సరిహద్దు రాష్ట్రములోనూ యింకాయితర ప్రాంతాలలోనూ వచ్చినమార్పులనుగురించి కాంగ్రెసు వర్కింగ్ కమిటివారు యీ రోజున చర్చించినట్లుగా తెలుస్తూ ఉంది.

రాజప్రతినిధి ఏదో నిర్ణయానికి వచ్చి ఆ నిర్ణయాన్ని కాంగ్రెసు వారికి తెలియచేస్తేనే తప్ప కాంగ్రెసు వర్కింగు కమిటివారు ఈ సమావేశములో రాజకీయమయిన ఏ ముఖ్య విషయాలనూ నిర్ణయించరని అనుకొంటున్నారు. మే మాసము సగపడేవరకున్నూ అంటే ఇన్మే ప్రభువు బ్రిటిషు ప్రభుత్వ మంత్రివర్గములో చర్చించేటంతవరకున్నూ బ్రిటిషు ప్రభుత్వము వారు ఏ నిర్ణయానికిన్నీ రారని తెలుస్తూ ఉంది.

[2 వ పేజీ చూడుడు

బ్రిటిష్‌ప్రభుత్వంతో సమాలోచనకు లార్డ్ ఇస్మే లండన్ ప్రయాణం

వైస్రాయి కార్యదర్శి, రాజకీయ సలహాదారుకూడా వెళ్లుతున్నారు

న్యూఢిల్లీ, మే 2 లార్డు ఇస్మే, వైస్రాయి రాజకీయ సలహాదారు సర్ కాన్రాడ్ కారోఫీల్డ్‌ను, వైస్రాయి ప్రైవేటు సెక్రటరీ జార్జి ఎబ్బెల్‌ను వెంటబెట్టుకొని ఈ ఉదయం న్యూఢిల్లీనుంచి లండనుకు ప్రయాణమై వెళ్లాడు.

లార్డ్‌ఇస్మేతో మరిద్దరు ఆఫీసర్ల ప్రయాణం

భారతసమస్యపై బ్రిటిష్ ప్రభుత్వానికి నివేదిక

న్యూఢిల్లీ, మే 1. వైస్రాయి రాజకీయ సలహాదారు సర్ కాన్రాడ్ కారోఫీల్డు, వైస్రాయి ప్రైవేటు శెక్రటరీ జార్జి ఎబ్బెల్ వీరిద్దరూకూడా రేపు లార్డు ఇస్మేజెంట లండన్ ప్రయాణమై వెళ్లుతున్నారు. భారతదేశ రాజకీయ పరిస్థితిని గురించి వైస్రాయి లార్డు మౌంట్‌బాటన్ తెలుసుకున్న విషయాలను, ఆయన ప్రతిపాదించబోతున్న పరిష్కారపద్ధతిని వీరు బ్రిటిషు ప్రభుత్వానికి నివేదిస్తారని తెలుస్తున్నది.

లార్డు ఇస్మేతో బాటు ఈ ఇద్దరు ఉద్యోగులు కూడా లండనుకు వెళ్లడము ముఖ్యంగా గమనించవలసిన విషయమని ఢిల్లీ రాజకీయ వర్గాలవారు అభిప్రాయపడుతున్నారు. స్వదేశ సంస్థానాధీశుల వైఖరి ఎలావున్నదీ, సార్వభౌమాధిపత్యం రద్దయినతరువాత ఏయేసమస్యలు ఉత్పన్నమయేదీ సర్ కాన్రాడ్ కారోఫీల్డు బ్రిటిష్ ప్రభుత్వానికి తెలియజేస్తాడని భావించడమవుతున్నది.

స్వదేశ సంస్థానాల రెసిడెంట్ల సమావేశము ఈ మధ్య ఢిల్లీలో జరిగినప్పుడు చేసుకొన్న నిర్ణయాలను గురించి కూడా ఇతడు బ్రిటిషు ప్రభుత్వానికి యెరుకపరుస్తాడు.

భారతదేశ ప్రస్తుత పరిస్థితిని లార్డుఇస్మే స్థూలంగా తెలియజేస్తాడని, మిగతా ఇద్దరు ఆఫీసర్లు రాజకీయాలకూ, పరిపాలనా వ్యవహారాలకూ సంబంధించినవిషయాలను తెలుపుతారని రాజకీయవర్గాల అభిప్రాయము.

ఇక్కడినుంచి స్వదేశం వెళ్లే బ్రిటిష్‌వారికి నౌకాప్రయాణసౌకర్యం

నౌకలలో తక్కువస్థలం: బ్రిటిష్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 2 భారతదేశ వైస్రాయితో సంప్రతించిన మీదట బ్రిటిషు ప్రభుత్వం ఈ కింది అధికార ప్రకటనను చేస్తున్నది

1947 వసంత ఋతువులో బ్రిటనుకు, తదితర ప్రాంతాలకు వెళ్లదలచిన పౌరులు చాలామంది ఆశాభంగం పొందవలసివచ్చింది. భారతదేశంనుంచి మాతృదేశానికి రాదలచినవారికి నౌకలలో స్థలం చూపడం అవసరమని వైస్రాయి ప్రత్యేక విజ్ఞప్తి చేసినందున అట్టి ఏర్పాటును చేయడమైనది. మిగతా అవసరాలు ఎన్నో వున్నప్పటికీ వాటిని కట్టిపెట్టి బ్రిటిషు ప్రభుత్వం ఈ ఏర్పాట్లు చేసింది.

యుద్ధంలో బ్రిటిషు నౌకలకు తీవ్రమైన నష్టం ఏర్పడింది. ఈ దృష్టినుంచి బ్రిటిషుప్రభుత్వం ఇంకా తెప్పరిల్లలేదు. అవసరాలకు కావలసినంత నౌకా సౌకర్యం లేదు. 1947 వసంతంలో భారతదేశంనుంచి ఇంగ్లండుకు రాదలచిన ప్రయాణీకుల సంఖ్య యథాప్రకారం కంటే తక్కువే అయినప్పటికీ ఆ కొద్ది మందినే స్వదేశం చేర్చడానికి తగిన నౌకా సదుపాయం లేకపోతున్నది. 1914-16 ప్రపంచయుద్ధానంతరంకూడా ఇదే విధమైన పరిస్థితి ఏర్పడింది. ఐతే నేటి పరిస్థితికంటే ఆనాటి పరిస్థితే ప్రమాదభరితమైనదని చెప్పవలసి వుంటుంది. ప్రయాణంచేయదలచి దరఖాస్తులు పెట్టినవారిలో అందరూ కాకపోయినప్పటికీ ఎక్కువమంది వచ్చేమూడునెలల్లోనూ ప్రయాణంచేయడానికి వీలవుతుంది. 1947-48 లో భారతదేశంనుంచి చాలామంది సివిల్, రక్షణశాఖ ఉద్యోగులు (బ్రిటిష్ వారు) కూడా స్వదేశానికి ప్రయాణమవుతారు. బ్రిటిషుప్రభుత్వం 1948 జూన్ నెలలోపుగా పరిపాలనాధికారాన్ని అప్పగింత పెట్టవలచింది కాబట్టి వీరందరూ వచ్చివేస్తారు. నౌకాసౌకర్యం లేదు

(2 వ పేజీ చూడుడు)

"దేశవిభజనతప్పదనే బ్రిటిషు ప్రభుత్వం భావిస్తున్నది"

సర్దార్ జె. జె. సింగ్ ప్రకటన

లండన్, మే 1 "భారతదేశాన్ని విభజించడం వినా వేరు గత్యంతరంలేదనే నిర్ణయానికి బ్రిటిషుప్రభుత్వం వస్తున్నట్లు నేను తెలుసుకోగలిగాను. ముస్లింలీగు ఎల్లప్పుడూ భారత విభజననే ఆకాంక్షిస్తోంది; యిప్పుడు కాంగ్రెసుగూడా యీ విభజన సిద్ధాంతానికి అంగీకరించింది. అందుచేత బహుశః యీ విభజనకు ఒప్పుకోవటం వినా వేరు మార్గాంతరంలేదని వారనుకొంటున్నారు. అయినప్పటికి భారతరాజకీయ సమస్యకు ఉత్తమ పరిష్కారం మే 16 అమాత్యవర్గకమేనని, ఎలాగైనా దీన్ని ముస్లింలీగు ఆమోదించేటట్లు చేయడానికి వైస్రాయి లార్డు మౌంటుబాటెన్ మార్గం కనిపెట్టలేకపోతాడాఅని బ్రిటిష్‌ప్రభుత్వం యింకా ఆశిస్తున్నేశింది" అని జె. జె. సింగ్ (అమెరికాలోని ఇండియాలీగ్ అధ్యక్షుడు) యివ్వాళ రాయిటర్ విలేఖరి సందర్శించగా తెలియజేశాడు.

ప్రముఖులైన పార్లమెంటుసభ్యులతోటి సంభాషణలు జరిపాడు. ఇండియామంత్రి లార్డు లిస్టోవెల్‌దీర్ఘంగా సంభాషించాడు. భారతరాజకీయస్థితులనుగురించి లిస్టోవెల్‌కు బాగా తెలుసునని, యేవిధమైన అల్లర్లు అరాచకము సంభవించకుండా శాంతియుతంగా పరిపాలనాధికారం భారతీయులపరంచేయడానికి ఉత్తమమార్గం కనిపెట్టడమే లిస్టోవెల్ సంకల్పమని జె. జె. సింగ్ తెలియజేశాడు.

సరిహద్దు రాష్ట్రములో అత్యాచారములు

పెషావరు, మే 1: నేటి ఉదయము పేషవజామున నౌషేరా, కంటోన్మెంటు నందలి ఒక బంగళా ఆవరణలో నిద్రించుచున్న యిరువురు హిందువులను కాల్చి చంపరని సరిహద్దురాష్ట్రి ప్రభుత్వప్రకటన యొకటి తెలుపుచున్నది. రాష్ట్రిమునందలి యితర ప్రాంతములలో విశేషములేమియు లేవు. (ఆ. ప్రె.)

గంటల పంచాంగం

సర్వజిత్ సం॥ వైశాఖ శు॥ త్రయో॥
1947 సం॥ మే 3 శనివారం
॥ త్రయో॥ ప 9-33వ॥ స్త ఉ 6-52వర్జ్యం
ప 8-8 ల 4 47 కు.
శు॥ చతుర్దశి మే 4 ఆదివారం
ఆ॥ చతుర్దశి ప 9 42 చిత్ర ఉ 7.39 వర్జ్యం
ప 1.33 ల 3-14 కు.

ఆంధ్రపత్రిక
సర్వజిత్ సం॥ వైశాఖ శు॥ త్రయో॥
శనివారము

జిన్నా గారి తర్కం

"పంజాబ్, బెంగాల్ రాష్ట్రముల విభాగము చేయవలెననని కోరుట చాల దుష్టమైన పద్ధతి. కేవలము కార్పణ్యముతో, కచ్చతో ఆ విధముగ కోరుచుండిరి. రాజప్రతినిధిగాని, బ్రిటిష్ ప్రభుత్వమువారుగాని ఈ వలలో పడి ఘోర తప్పిదము చేయరని నేను విశ్వసిస్తున్నాను." అని ముస్లింలీగ్ అధ్యక్షుడు జిన్నా గారు మొన్న బుధవారము నాడొక ప్రకటనము చేసిరి. అదే రోజున రాజ్యాంగపరిషత్తు అధ్యక్షులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ గారు "భారతదేశమును విభజించుటే జరిగిన అట్టి విభజనము సంపూర్ణముగ, సక్రమముగ లోపరహితముగ జరుగవలెను. పంజాబ్ బెంగాల్ రాష్ట్రములు విభజింపవలెను. ఏవిధమైన తగాదాకు అవకాశము లేకుండ చేయవలయును." అని హెచ్చరించుచు ఒక ప్రకటనముచేసిరి. దేశ విభజన అనివార్యమని బ్రిటిష్ అధికారులును, భారతనాయకులును భావించుచున్నట్లు ఇటీవలి ప్రకటనలవల్ల స్పష్టమైనది. అఖిల భారత సంస్థాన ప్రజా మండలి వార్షిక సమావేశమున "భారత దేశప్రాంతముల నెన్నింటి విముక్తి చేయ వీలగునో 'అన్ని ప్రాంతముల తక్షణము విముక్తిచేయుదుము. కొన్నిప్రాంతములు దేశ స్వాతంత్ర్య సంపాదనకు ప్రతిబంధకములు కల్పించినను, ఆ ప్రాంతముల వదలి, అవరోధముల అధిగమించి స్వతంత్రభారత దేశమును నెలకొల్పుదుము." అని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు స్పష్టముచేసిరి. ముస్లింలీగువారు బ్రిటిష్ వారితో సహకారము చేయుచు కాంగ్రెసుతో సహాయ నిరాకరణము సాగించుచు తమ లక్ష్యమును సాధింపదలచెను. బ్రిటిషు ప్రభుత్వము ప్రారంభమునుండియు ముస్లింలీగుకు మద్దతు నిచ్చుచుండెను. కాంగ్రెసువారు బ్రిటిషు ప్రభుత్వ మే 16 వ తేదీ ప్రకటనమును అంగీకరించి కేంద్రకార్యవర్గమున చేరిరి. ముస్లింలీగువారు మే 16 వ తేదీ ప్రకటనమును నిరాకరించి, వైస్రాయి వేవెల్ సహాయముతో, కేంద్రకార్యవర్గమున చేరకలిగిరి. భారతరాజ్యాంగ వ్యవహారములం దేర్పడిన విషమ పరిస్థితుల కిదే కారణము.

కేంద్రకార్యవర్గమున చేరుటకు మే 16 వ తేదీ ప్రకటనమును అంగీకరించు టవసరమని ఉద్ఘోషించిన వైస్రాయి వేవెల్ కాంగ్రెసు సభ్యుల అభిప్రాయమును తెలుసుకొనక, వారి ఆమోదమును పొందక లీగుసభ్యుల తన కార్యవర్గమున చేర్చుకొనెను. కాంగ్రెసువాదములనే కాంగ్రెసుకు హాని చేయుటకు వీరు వినియోగించుచు వచ్చిరి. మే 16 వ తేదీ పథకమును తయారుచేయుటయందేమి, పిమ్మట డిసెంబరు 6 వ తేదీ వివరణయందేమి బ్రిటిషుప్రభుత్వము కాంగ్రెస్ అంగీకరించిన ప్రతిపాదనల జేపరతుగ, పూర్వాపరముల వదలి లీగును తృప్తిపరచుటకు వినియోగించెను. భారత యూనియను రాజ్యాంగమున చేరనొల్లని ప్రాంతముల బలాత్కరించి యూనియన్‌లో చేర్చమని కాంగ్రెస్ హామీ నిచ్చినది. కాని అది కాంగ్రెస్, ముస్లింలీగ్‌కు, సంస్థానములకు బ్రిటిష్‌వారి నిర్గమనానంతరము తన వైఖరి ఎట్లుండునో వివరించుచు ఇచ్చిన హామీ. కాని బ్రిటిష్ ప్రభుత్వము ఆహామీని పురస్కరించుకొని వెంటనే పాకిస్థాన్, రాజస్థాన్‌ల ఏర్పాటుచేయుటకు పూనుకొనుచున్నది. దేశ విభజన వివరముల చర్చించుటకు ఇప్పటి వైస్రాయి మౌంట్‌బాటన్ మరొక సిమ్లా సమావేశమును ఈ మాసముననే జరుపదలచినట్లు మా ఢిల్లీ విలేఖరి తెలిపెను. ఇట్టి సమావేశములు నిరుపయోగమని ఇంక మీదట భారతవ్యవహారముల పరిష్కరించుకొనవలసినది భారతీయులేనని, కనుక ప్రధానపక్షముల ప్రతినిధులు బ్రిటిష్‌ప్రభుత్వ ప్రమేయములేక, సమావేశమై వివాదాంశముల విచారించి సమాధానపడుట ఉత్తమమని పండిట్ నెహ్రూగారు ఈ మధ్యనే ప్రకటించియుండిరి. దేశ విభజన సూత్రమును కాంగ్రెస్ అంగీకరించిన పిమ్మట జిన్నాగారికి కాంగ్రెస్‌ప్రముఖులతో ఇతర వివరముల చర్చించుట కెట్టి అభ్యంతరము ఉండరాదు. కాని కాంగ్రెసు పంజాబ్, బెంగాల్ విభజనను కోరుచున్నందునే బ్రిటిషువారి సహాయముతో అట్టి విభజనను నివారింపగల మని జిన్నాగారుఆశించుచుండవచ్చును. కాని "పంజాబ్ విభజన మనమూహించుచున్న దానికంటె త్వరగా జరుగవచ్చును." అని మాస్టర్ తారాసింగుగారు ప్రకటించిరి. దేశ విభజనమును ఒక పర్యాయము అంగీకరించిన, ఆ సూత్రము ప్రకారము విభజన ప్రారంభించిన అందుకు ఒక హద్దు అంటూ ఉండజాలదు. ఆకారణముననే కాంగ్రెస్ ఇంతకాలము దేశ విభజనకు అంగీకరించియుండలేదు. జిన్నాగారిప్పటి కా విషయమును గుర్తింపగలిగిరి. "పాకిస్థాన్ రాష్ట్రములలో అల్పసంఖ్యాకులైనహిందువులు కోరినా రన్నంతమాత్రమున బ్రిటిష్‌ప్రభుత్వము వారు ఇట్టి విభాగమునకు పూనుకొనరాదు. ఈ విధముగ విభాగము చేసిన మిగత అన్నిరాష్ట్రములను ఇదే విధముగ విభాగము చేయవలసి వచ్చును. ఆ విధముగ విభాగము చేయుట ప్రమాదకరము. రాష్ట్రములను ఎక్కడి కక్కడ విడగొట్టి అనేక ముక్కలుగ చేయవలసివచ్చును. అందువలన ఇప్పటి కన్న ప్రమాదకరమైన పరిస్థితులు ఏర్పడును." అని లీగు అధ్యక్షుడు జిన్నాగారు ప్రకటించిరి. దేశవిభజన ఏవిధముగ ప్రమాదకరమో తెలుపుట కవసరమైన వాదములన్నియు జిన్నాగారి ప్రకటనయందే కలవు. కాని జిన్నాగారి వాదమునకు, వారిలక్ష్యమునకు మామూలుగనే ఎట్టిసంబంధము ఉండదు. ఈ కొత్తప్రకటనమువల్ల జిన్నాగారు, పంజాబ్, బెంగాల్ రాష్ట్రముల విభజనను ప్రతిఘటించుటకు, అదే సూత్రము ననుసరించి ఇతరరాష్ట్రములనుకూడ విభజింపవలసినదని కోరునట్లు కన్పించుచున్నది. సాధ్యాసాధ్యములతో వీరికి నిమిత్తము లేదు. బెంగాల్, పంజాబ్ రాష్ట్ర విభజన ఎంత ప్రమాదకరమో, దేశవిభజనము అంతకంటెఎక్కువప్రమాదకరము. ఇట్టి విభజనవల్ల అల్పసంఖ్యాక సమస్య పరిష్కారము కానేరదని, కనుక ప్రయోజనము లేదని బ్రిటిషుప్రభుత్వ మే 16 వ తేదీ ప్రకటన స్పష్టము చేసియుండెను. కాని ఇప్పుడు అట్టి విభజనమునే బ్రిటిషుప్రభుత్వము కొనసాగింపనుద్యమించినది. వీటన్నింటివల్ల బ్రిటిష్ ప్రభుత్వ ఫిబ్రవరి 20 వ తేదీ ప్రకటన ఉద్దేశమును బ్రిటిష్ ప్రభుత్వ నైజమునే శంకింపవలసివచ్చుచున్నది. బ్రిటిష్ ప్రభుత్వము భారతీయులకు సంపూర్ణ స్వాతంత్ర్యమొసగి, అఖిల ఆసియా రాజ్యములలో భారత దేశము సముచితస్థానము పొందకలుగునట్లు చేయుటకే సంకల్పించుకొనియున్నదని బ్రిటిష్‌ప్రధాని ప్రకటించియుండెను. వారు ఆ ప్రకటనకు కట్టుబడియున్న అన్నిపక్షములు అంగీకరించినట్టి మే 16 వ తేదీ ప్రకటనమునే భాయపరచి, ఆ ప్రకారము తయారగు రాజ్యాంగమును అంగీకరించి, ఆ రాజ్యాంగము ప్రకారమేర్పడు భారతయూనియన్ ప్రభుత్వమునకు అధికారము వప్పగింతపెట్టి వెళ్లిపోవలెను.

గాంధిజీ అభిప్రాయం

1 వ పేజీ తరువాయి

కారకులు అయిన రాజప్రతినిధి గౌరవానికిన్నీ, జిన్నా గౌరవానికిన్నీ భంగము కలిగిందని నేను అభిప్రాయపడుతూఉన్నాను

ఆ విజ్ఞాపనను తన అనుచరులు అనుసరించలేదని జిన్నా వాదించవచ్చును. ఆ విధముగా జిన్నా అనేట్లయితే ఆయన ఏ భూమిమీద నిలుచున్నాడో ఆ భూమి కుంగిపోతున్నదన్నమాట. ఏమంటే ముస్లిము జనాభాకు అంతటికిన్నీ ప్రతినిధిగా ఉన్న ఏకయికసంస్థ ముస్లిములీగు అని ముస్లిములీగువారు చెపుతున్నారు. అటువంటి ముస్లిములీగుకు ఆయన నిర్వివాదముగా అధ్యక్షుడుగా ఉన్నాడు. అటువంటి సందర్భములో ముస్లిముల రాజకీయలక్ష్యముఅయిన పాకిస్థాన్‌కోసము ముస్లిములు దౌర్జన్యము ఎందుకు చేయవలసివచ్చింది? ముస్లిములీగు అధికారము ఎక్కడఉంది? యూనిచాతుర్యానికి కాకుండా ఆయుధబలానికి బ్రిటిషు ప్రభుత్వము లొంగిపోవలసిందేనా? ఆ విజ్ఞాపనములో అన్నిపంక్తుల అర్థమూ ఆవిజ్ఞాపనములో దస్కతులు పెట్టినవారు గమనించనప్పుడు ఆ విజ్ఞాపనము ప్రకటించడములో తెలివితేటలు ఏమిటో నాకు తెలియడములేదు."

వైస్రాయికి గాంధిజీ హెచ్చరిక

యునైటెడ్ ప్రెస్ విలేఖరి ఇలా వ్రాస్తున్నాడు: తానూ, జిన్నాగారూ జాయింటుగా విజ్ఞాపనము చేసినతరువాతకూడా నవఖాలీలోనూ, కలకత్తాలోనూ, సరిహద్దురాష్ట్రంలోనూ ఇంకా మతకలహాలు సాగుతూఉన్నదని గాంధిజీ ఈరోజు ప్రార్థనసభలో వైస్రాయి నుద్దేశించి ప్రకటించారు. ఆ విజ్ఞాపనము చేసినతరువాత ప్రజాశాంతిని నెలకొల్పవలసిన బాధ్యత ఆ విజ్ఞాపనము చేసినవారిపై బడిందని గాంధిజీ అన్నారు.

ఈవిజ్ఞాపనమును చేయించిన వైస్రాయి సంతకందారుల విజ్ఞాపనాంశముల ఎంతవరకు అమలుచేస్తూ ఉన్నారో పరిశీలించవలసి ఉండెననిగాంధిజీ అన్నారు. తన కుపదేశించినంతవరకు తనబాధ్యతను నిర్వహిస్తున్నాననీ హిందూ కిరాతకుల చేతుల్లో ఒక్కముస్లిం మరణించినా తాను ప్రాయశ్చిత్తం చేసుకుంటాననీ గాంధిజీ చెప్తూ వచ్చారు. ఇప్పటివరకూజిన్నాగారిలాంటి పనిని ఏమీ చేయకపోవడం శోచనీయం అన్నారు గాంధిజీ. జాయింటు విజ్ఞాపన ప్రయోజనం పూర్తిగా రద్దయిపోతూ ఉందిఅనీ కనుక వైస్రాయి ఈ విషయమై శ్రద్ధగా పరిశీలించాలనీ గాంధిజీ హెచ్చరించాడు.

తిరిగివెళ్లేవారికి ప్రయాణ సౌకర్యం

(1 వ పేజీ తరువాయి)

కాబట్టి, ప్రయాణీకులను పన్నెండు నెలల మీద సమానంగా పంచి, సౌకర్యం కలిగించవలసివుంటుంది. అలా చేస్తేనే రాదలచిన వారిని స్వదేశం చేర్చడానికి వీలవుతుంది. ఎంతమందికి ఈ సౌకర్యం కలిగించవలసి వుంటుందో ముందుగానే అంచనావేసి, లెక్కతయారు చేసుకోవాలి. ప్రయాణ సౌకర్యాన్ని కలిగించేవిమయిత్వరలోనే ఒక నిబంధన ఏర్పడుతుంది. భారతదేశానికి వెళ్లేవారి సంఖ్యను కూడా పరిమితంచేస్తేనేగాని, అంచనాప్రకారం పనిచేయడానికి వీలుండదు. సాధ్యమైనంత వరకు తక్కువమంది వెళ్లేటట్లు చూడాలి.

కాబట్టి రానున్న 12 నెలలలో భారతదేశానికి ప్రయాణమై వెళ్లదలచిన, ఈ 12 నెలలలోనే తిరిగి స్వదేశం రాదలచిన బ్రిటిషువారు తమప్రయాణాన్ని వాయిదా వేసుకోవడం మంచిదని ప్రభుత్వం గట్టిగా సలహా ఇస్తున్నది. నౌకాప్రయాణసౌకర్యం ఎక్కువయేవరకు వీరు, ఏదైనా ముఖ్యమైనపని వుంటేనే తప్ప, తమ ప్రయాణాన్ని వాయిదా వేసుకోవడం ఉత్తమం.

విమాన సౌకర్యం

న్యూఢిల్లీ, మే 1 భారతదేశంనుంచి బ్రిటనుకు వెళ్లదలచిన సివిలియన్, ప్రయాణీకులకు విమానాలలో అదనపు సౌకర్యం ఏర్పాటుచేయడమైనది. భారతదేశంనుంచి బ్రిటనుకు వెళ్లి, రానున్న 14 నెలలలో తిరిగి భారతదేశం రాదలచుకోనివారే ఈ సౌకర్యాన్ని పొందగలరు. బ్రిటనుకు వెళ్లదలచుకున్నవారు ఈ విమాన ప్రయాణ సౌకర్యంనిమిత్తం 'ఏర్ ప్రయార్టీస్ సివిల్ సెక్రటరీ'కి (న్యూఢిల్లీ) వెంటనే దరఖాస్తులు పెట్టుకోవాలి. ఇందుకు ప్రత్యేక దరఖాస్తు పారములున్నవి.

వీరికి 1948 జూన్‌లోగా తిరిగి భారతదేశానికి రాబోవడంలేదని సర్టిఫికెటు వుండాలి.

చేనేత కార్మికుల సత్యాగ్రహ సంకల్పం

(1-వ పేజీ తరువాయి)

న్‌లో మొత్తం 600 గ్రామసంఘాలువున్నవి. దాదాపు లక్షమంది సభ్యులువున్నారు. సమావేశం ఆంధ్రరత్నభవనం (ఆంధ్రరాష్ట్రం కాంగ్రెస్ ప్రధాని కార్యాలయం)లో జరిగింది. రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కె. ఓబులరెడ్డిగారు కూడా ప్రత్యేకాహ్వానంపై ఈ సమావేశానికి హాజరైనారు. ఆంధ్రదేశంలోని వివిధప్రాంతాలనుంచీ 200 మంది ప్రతినిధులు హాజరైనారు.

తమకు ప్రభుత్వం అన్యాయాన్ని చేయదలచిందనీ, దీన్ని నివారించుకోడానికి సత్యాగ్రహం చేయ సంకల్పించుకున్నామనీ తీర్మానించారు. ఈ అన్యాయాన్ని నివారించడానికి చేతనైన ఇతర పద్ధతులన్నిటినీ అవలంబించి చూశామనీ, ఏలేలాభంలేకపోయినందుకే నేడు ఈ తీవ్ర విధానానికి దిగవలసి వచ్చిందనీ స్పష్టపరిచారు. సత్యాగ్రహం ప్రారంభించడానికి అనుమతి ఇవ్వవలసిందని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీని ఈ తీర్మానంలో చేనేతకార్మికులు కోరారు. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గం త్వరలో సమావేశమై ఈ చేనేత కార్మిక కాంగ్రెసు తీర్మానాన్ని పరిశీలిస్తుందని తెలుస్తున్నది. రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షుడు మద్రాసు ప్రభుత్వం వద్దకు ఒక రాయబారం బయలుదేరవచ్చు. రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు రంగాగారు ఈసభకు హాజరు కావడానికి వీల్లేకపోయింది.

చేనేత వస్త్రాల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నందున ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ ఇదివరలో మజూరీ కంట్రోల్ బోర్డును ఒకదాన్ని స్థాపించింది. అందులో రంగాగారు కూడా ఒకసభ్యుడు. ఆ బోర్డు సవ్యమైన మజూరీలను నిర్ణయించింది.

కాంగ్రెస్ కార్యవర్గం

(1-వ పేజీ తరువాయి)

పంజాబు బెంగాలు రాష్ట్రాలను విభజించవలెనని ఇటీవల కాంగ్రెసు నాయకులు చాలా పెద్దవారు చెపుతూ ఉన్నప్పటికిన్నీ భారతదేశాన్ని రెండు సర్వాధికార రాష్ట్రాలుగా కానీ మూడు సర్వాధికార రాష్ట్రాలుగా కానీ విభాగము చేయవలెనని కాంగ్రెసు అభిప్రాయము కాదనిన్నీ భారతదేశముఅంతా ఏకముగా ఉండడమే కాంగ్రెసు అభిప్రాయమనిన్నీ కాంగ్రెసు నాయకుడు చాలా ప్రసిద్ధుడు ఒకాయన చెప్పినాడు. అయితే ముస్లిములీగువారు కోరినట్లుగా భారతదేశాన్ని విభాగముచేయడమే తప్పనిసరి అయ్యేట్లయితే పంజాబు బెంగాలు రాష్ట్రాలను విభజించడము తప్పదని కాంగ్రెసువారి అభిప్రాయము. రాజప్రతినిధితో కాంగ్రెసువారు చర్చించినప్పుడు బ్రిటిషు ప్రభుత్వ మంత్రివర్గ పథకము ప్రకారము ఐక్య భారతదేశాన్నే కాంగ్రెస్‌వారు కాంక్షిస్తున్నట్లున్నూ పార్వభౌముని ప్రభుత్వమువారు పాకిస్తాన్‌ను అంగీకరించేట్ల బెంగాలు పంజాబు రాష్ట్రాలను విభాగముచేయక తప్పదని కాంగ్రెసువారు చెప్పినట్లున్నూ తెలుస్తూఉంది. ఏది ఏమయినప్పటికిన్నీ అన్ని ఏర్పాట్లకున్నూ కాంగ్రెసువారు సంసిద్ధము అవుతూ ఉన్నారు.

కాంగ్రెసు అధికారవర్గమువారి కోరికను అనుసరించి ఈ సమావేశానికి గాంధీజీ వచ్చి హాజరు అవుతూఉన్నందువల్ల ఈ సమావేశము చాలా ప్రాముఖ్యమయింది అవుతూఉంది.

సరిహద్దు రాష్ట్రాన్ని గురించి బహుదూరము చర్చించినవారనిన్నీ ఈ రాష్ట్ర వ్యవహారాన్ని కాంగ్రెసువారు పరిశీలింపముగా చేయదలచుకొన్నారనీ తెలుస్తూ ఉంది. ఇటీవల ఈ రాష్ట్రములో అల్లరులు మహా ఘోరముగా చెలరేగినవి. రాజప్రతినిధి స్వయముగా ఈ రాష్ట్రము వెళ్లి పరిస్థితులను పరిశీలించవలసిన అగత్యము కలిగింది. అందులో సరిహద్దు రాష్ట్ర మంత్రివర్గము ప్రతిపక్షుల తీవ్ర విమర్శకు గురిఅయింది. అందువల్ల యీ రాష్ట్ర వ్యవహారము చాలా ప్రాముఖ్యానికి వచ్చింది. కిందటి వారాంతాన సర్దార్ వల్లభభాయిపటేలు ఈ రాష్ట్రము విషయములో చేసిన ప్రకటనను యీ సందర్భములో గుర్తులో ఉంచుకోవలెను. ఈ విషయములో రాజప్రతినిధి నిర్ణయము ఏమిటో చూడవలసిఉంది. ఈ విషయాన్ని గురించి కాంగ్రెసు వర్కింగ్ కమిటీవారు ఒక తీర్మానము చేస్తారనిన్నీ తెలుస్తూ ఉంది.

కాంగ్రెసు వర్కింగ్ కమిటివారు సమావేశము కావడానికి పూర్వము నెహ్రూ పండితుడున్నూ, సర్దార్ పటేలున్నూ గాంధీమహాత్ముణ్ణి సందర్శించి ఆయా విషయాలు చర్చించినారు.

బెంగాలు రాష్ట్రమునుంచి అనేకమంది హిందూ నాయకులు ఢిల్లీవచ్చినారు రాజ్యాంగ నిర్వహణ సౌలభ్యముకోసము తూర్పు పంజాబును ఏర్పాటు చేయవలసిందని కాంగ్రెసు వర్కింగ్ కమిటీవారు లోగడ తీర్మానముచేసిన విధముగా బెంగాలు విషయములో ఒక తీర్మానము చేయవలసిందిగా కాంగ్రెసు వర్కింగ్ కమిటివారిని ఈ బెంగాలు హిందూనాయకులు కోరుతారు. ఇందుకోసమే వీరు ఢిల్లీ వచ్చినారు.

కలకత్తా పరిస్థితులు

కలకత్తా, మే 1 నేడు నగరంలో జరిగిన సంఘటనలలో యిద్దరు మరణించిరని, 15 మందిగాయపడిరని బెంగాల్ ప్రభుత్వమువారు నేటిరాత్రి 11 గంటలకు ప్రకటించిరి. హౌరాలో ఒకే ఒక సంఘటనజరిగెను. ఒకని పైబడికొట్టగా అతడు మరణించెను. ఈ సంఘటన జరిగినప్రదేశంలో 21 మందిని అరెస్టుచేసిరి. "నేడు నగరంలో 14 సంఘటనలు మాత్రమే జరిగెను. దుర్మార్గులు శాంతికి భంగము కలుగజేయకుండ పోలీసు బందోబస్తు హెచ్చుచేయబడినది. కాసిపూరు పోలీసు స్టేషనుక్రిందనున్న ప్రాంతములో దొమ్మి ఆపుటకు పోలీసులు ఆరుబాల్లుకాల్చిరి. ఆగ్గరిని కస్టడీలోనికి తీసికొనిరి. మరియొక సందర్భమున లూటీ ఆపుటకు పోలీసులు ఒకబాలు కాల్చిరి. బాంబులు విసిరిన సందర్భములు వాల్గుండెను. ఈ సంఘటనల సందర్భమున 15 మందిని అరెస్టు చేసిరి. నేడు జరిగిన సంఘటనలలో రెండు వాట్‌గంజి పోలీసుస్టేషను క్రిందనున్న ప్రాంతములో జరిగెను. ఆ ప్రాంతములో 35 గంటల కర్ఫ్యూ ఉత్తరువు అమలు చేయబడినది. ఈ సంఘటనల సందర్భమున 21 అరెస్టులు జరిగెను. అని ప్రకటన తెలుపుచున్నది.

కలకత్తా ఉత్తర ప్రాంతములలో దొమ్మి హత్యాసేరములు ఆరోపింపబడిన కొంతమంది కలకత్తాపోలీసు కానిస్టేబిళ్లపై కేసులు దాఖలు చేయబడుచున్నవని బెంగాలు ప్రభుత్వప్రచురణ శాఖాధికారి నేటిరాత్రి ప్రకటించెను. 'డ్యూటీలోలేని పోలీసులు కొందరు ఒక బస్తీపై దాడి వించి నష్టము కలిగించిరని, కొందరిని గాయపరిచిరని ఆరోపణ జరిగినది. పరిస్థితులు వెంటనే అదుపులోనికి తీసికొనిరాబడినవి పోలీసులపై ఆరోపణలు శ్రద్ధగా విచారింపబడుచున్నవి' అని ప్రకటన తెలుపుచున్నది.

'కలకత్తా ఉత్తర పరిసరములలో ఒక బస్తీ ప్రాంతమునందు పోలీసు అత్యాచారములు జరిగినట్లు వార్తలువచ్చినవి. ఈ బస్తీలో 2500 మంది నివసించుచున్నారు. ఇంతవరకు చేసిన సంఘటనల వివరములు ఆందోళన కలిగించుచున్నవి. ఈ విషయమును విచారించి సేరస్థులపై తగినచర్యగైకొనవలెనని మేము ప్రభుత్వమువారిని కోరుచున్నాము' అని బెంగాల్ పౌరస్వాతంత్ర్య సంఘకార్యదర్శి శ్రీ నిరంజన్, సేన్‌గారును, సంఘసభ్యుడు లతీఫ్‌గారును ఒక ప్రకటనలో చెప్పుచున్నారు. (ఆ. ప్రె)

రాజ్యాంగపరిషత్తు సమావేశానికి హాజరైన సంస్థాన ప్రతినిధులు సర్ విజయరాఘవాచారి, (ఉదయపూర్) సర్ కృష్ణమాచారి (జయపూర్).

సంయుక్తరాజ్య మహాసభ

అరబ్బులుకోరినస్వాతంత్ర్య తీర్మానం వీగిపోయెను

న్యూయార్కు, మే 1 పాలస్తీనా వ్యవహార సమస్యనుగూర్చి చర్చించుటకై సంయుక్తరాజ్య మహాసభ ప్రత్యేక సమావేశము నేడు ప్రారంభమైనది.

పాలస్తీనా వ్యవహార పరిస్థితులను గూర్చిన నిజసందర్భములను తెలిసికొనుటకు ఒక కమిటీని ఏర్పాటు చేయవలెనను తీర్మానమును సభా కార్య క్రమములో చేర్చవలెనని బ్రిటిషు ప్రతినిధి కోరెను కాని, ఆ తీర్మానమును సభా కార్య క్రమములో చేర్చుటకు వీలులేదని సిరియా ప్రతినిధియను ఫారిస్ అల్ ఖవులీగారున్నూ ఇరాకు ప్రతినిధియగు ఫాక్ జమాలీగారున్నూ ప్రతిఘంటించిరి.

ఈ సభలో పాలస్తీనా వ్యవహారానికి సంబంధించిన యూదుల ప్రతినిధులులేరు గనుక వారు చెప్పెడి విషయమునుకూడా తెలిసికొనగల కమిటీ నొకదానిని నియమించుట యుక్తమని బ్రిటిషు ప్రతినిధియగు సర్ ఆలెగ్జాండరు కౌడగనుగారు వాదించిరి. యీసంయుక్తరాజ్యసభలో యూదులప్రతినిధులు పాల్గొనుటకు వీలులేదనిమాత్రం బ్రిటిషు ప్రతినిధి తన ప్రతిపాదనమును తెలియజేసెను. సంయుక్తరాజ్యసభ సర్వసభ్య సమావేశముయొక్క కార్యక్రమములో బ్రిటిషు ప్రతినిధి కోరిన కమిటినిగూర్చిన తీర్మానము చేర్చుటకు అంగీకరింపబడెను. సభ తిరిగి సాయంకాలము సమావేశమయ్యెను.

పాలస్తీనాకు స్వాతంత్ర్యం ఇవ్వాలని అరబ్బుల తీర్మానం

పాలస్తీనా దేశమునకు వెంటనే స్వాతంత్ర్యము నొసంగవలెననిఅరబ్బీరాజ్యాల ప్రతినిధులు ఒక తీర్మానముపై చర్చ జరుగవలెనని సారధ్యకమిటీ సమావేశంలో ప్రతిపాదించిరి ఈ తీర్మానము ఓడిపోతుందని తెలిసినపిమ్మట ఈతీర్మానముతో తనకు సంబంధము లేదని యీజిప్టు ఉపసంహరించుకొనుటకు ప్రయత్నము చేసింది. అటుపిమ్మటనే తీర్మానముపై సారధ్య కమిటీ మెంబర్ల వోట్లు లెక్కింపబడెను. ఈ తీర్మానమునకు ప్రతికూలంగా ఫ్రాన్సు, బెల్జియం, కెనడా, అమెరికా, ఇంగ్లాండు, స్వీడెను, హండూరా రాజ్యాల వారు వోటు యిచ్చిరి. పోలెండు, జెకోస్లావేకియా, బ్రెజిలు, రష్యా, ఇండియా రాజ్యాలు వోటు యివ్వకుండా తటస్థంగా ఉండెను.

అరబ్బులు కోరినట్లుగా జరుగవలసిన చర్చను విస్తరించి జరుపవలెనని రష్యా తన కోరికను తెలియజేసెనుకాని. ఆంగ్లో అమెరికను కూటములోని రాజ్యాల వోట్ల బలంచే తీర్మానము ఓడింపబడెను.

అరబ్బుల తీర్మానం నిరాకరణ

న్యూయార్కు, మే 2 పాలస్తీనాపై బ్రిటన్ అధికారాన్ని తొలగించి సర్వస్వతంత్ర దేశంగా ప్రకటించాలని ఐక్యరాజ్య సమితి సామాన్య సమావేశములో నిన్న సాయంకాలం అరబ్బులు ప్రవేశపెట్టిన తీర్మానం నిరాకరించబడింది.

అరబ్బుల తీర్మానం బుధవారం నాడు సారధ్య సంఘంచే నిరాకరించబడింది. నిన్నటి సామాన్య సమావేశంలో తీర్మానానికి ప్రతికూలంగా 24 ఓట్లు అనుకూలంగా 15 ఓట్లు పడ్డాయి. 10 మంది హాజరుకాలేదు. అనుకూలంగా ఓటుచేసిన వారిలో భారతదేశం, రష్యా ప్రతినిధులున్నారు.

అయితే పాలస్తీనా సమస్యపై సమగ్రమైన చర్చకు సమితి రాజకీయ సంఘంలో అవకాశం ఇవ్వగలనని అధ్యక్షుడు వాగ్దానము చేశాడు.

విషయ పరిశీలన సంఘాన్ని నియమించే విషయం చర్చించాలని బ్రిటన్ చేసిన ప్రతిపాదనను అరబ్బులు ప్రతిఘటించినప్పటికి సమితి అంగీకరించింది.

నవఖాలీ, టిప్పరా ఘోరములు

బెంగాలు ఎసెంబ్లీలోప్రకటన

కలకత్తా, మే 1 'గత అక్టోబరు నెలలో కలహములలో నవఖాలీలో రెండు వందల యిరవైమంది టిప్పరాలో 855 మంది మరణించిరి. వీరిలో 87 మంది పోలీసులేదా మిలిటరీ కాల్పుల మూలమున తక్కినవారు కొట్లాటలలో మరణించిరి' అని నేడు బెంగాల్ ఎసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానమొసంగుచు హోంశాఖమంత్రి పార్లమెంటరీ కార్యదర్శి నజ్రుల్లా గారు చెప్పిరి.

ఇంకను ఆయన ఈ క్రింది వివరములు తెలియజేసెను నవఖాలీలో 881 గృహములు, టిప్పరాలో 1718 గృహములు దగ్ధమైపోయెను. నవఖాలీలో 2266 గృహములను, టిప్పరాలో 2170 గృహములను కొల్లగొట్టిరి. టిప్పరాలో దాదాపు 6520 సుడిసెలను తగులబెట్టిరి. నవఖాలీలో యిద్దరు స్త్రీలను ఎత్తుకొని పోయినట్లు తెలియవచ్చినది. వీరిలో ఒకతె కనుగొనబడినది. టిప్పరాలో 5 గురు స్త్రీలను ఎత్తుకొనిపోయినట్లు తెలిసినది. వారందరు కనుగొనబడిరి. నవఖాలీలో బలవంతంగా మతాంతరులు గావింపబడిన వారిసంఖ్య 9895. టిప్పరాసంఖ్యలు తెలియలేదు. నవఖాలీలో 1051 మంది ని, టిప్పరాలో 1186 మందిని అరెస్టు చేసిరి. వీరిలో 1821 మంది జామీనుపై విడుదలైరి. టిప్పరాలో విచారణ గావించుటకు సింప్సను ఐ. సి. ఎస్. నవఖాలీలో విచారణ గావించుటకు ఆర్. గుప్తా ఐ. సి. ఎస్. గారలు నియమింపబడిరి ఈ యిద్దరు అధికారులు నివేదికలు పంపిరి. కాని వారి నివేదికల ప్రతులను సభ్యులకు అందజేయుట వాంఛనీయముకాదని తలపబడినది" ఆ. ప్రె.

రాజ్యాంగ పరిషత్ సమావేశం వాయిదా

న్యూఢిల్లీ, మే 2 ప్రాథమిక స్వత్వ సంఘుని వేదికలోని పలు వివరాలను ఆమోదించి నేడు రాజ్యాంగ పరిషత్సమావేశం ప్రస్తుతానికి ముగిసింది. మరుచటి సమావేశం ఎప్పుడు జరిగేది అధ్యక్షులు నిర్ణయిస్తారు.

పంజాబు లీగులో చీలికలు లేవట

లాహోరు, మే 1 పంజాబు ముస్లిమ్ లీగు కార్యాచరణసంఘ కార్యదర్శి ఖ్వాజా రాజీనామాచ్చిన షౌకత్ హయాత్ ఖానుగారు అసోసియేటెడ్ ప్రెస్‌వారితో ముచ్చటించుచు పంజాబులీగు అధిష్ఠాన వర్గంలో చీలిక లేర్పడెనను పత్రికా వార్తలను అపహసించిరి. ఈ వార్తలు ఊహలపై ఆధారపడియున్నవని, ప్రజలను తప్పుద్రోవలో పెట్టుటకు ఉద్దేశింపబడినవని, ముస్లిమ్‌లీగుకు ప్రతికూలముగానున్న పత్రికలు ఈ వార్తలను ప్రచారము చేసెనని ఆయన చెప్పుచు పంజాబు ముస్లిమ్ లీగులోని వారందరు ఒక్కనిలకే నిలచియున్నారని, పాకిస్థాను ఆశయమునకు కట్టుబడియున్నారని చెప్పిరి. అల్లరులలో నష్టపడిన వారి పరామర్శ, పునరుద్ధరణ కార్యక్రమములపై దృష్టి కేంద్రీకరించు ఉద్దేశ్యముతో తాను తన ఉద్యోగమునకు రాజీనామా నిచ్చెనని ఆయన చెప్పెను.

పంజాబు ముస్లిమ్‌లీగు కార్యదర్శిపదవికి రాజీనామానిచ్చిన మియాముంటాజ్ దౌల్తానాగారు, లీగు కార్యాచరణసంఘ శాంతి కార్యక్రమము ననుసరించి నిర్మలీకరణకు బయలుదేరివెళ్లెను. అ. ప్రె.

కలకత్తాలో కర్ఫ్యూ

కలకత్తా, మే 1 వన్‌గంజ్ పోలీసు స్టేషను ప

అనేకసంవత్సరాలుగా భారతనారీ మణులకు విశ్వసనీయంగా సేవ చేసి, లోధ్ర పౌష్టిగా అధికవడగిన గర్భాశయ టానిక్ ధమనే ప్రతిష్ఠ నార్జించి స్థిర పరచుకొన్నది.

లోధ్రమ వారికి మంచి ఆరోగ్యమూ, బలమూ చేకూరుతవి

కేసరికుటీరము లిమిటెడ్,
మద్రాసు 14.
ఒరిస్సా, సైజామ్ డొమినియన్సు, ఆంధ్రజిల్లాలు
తమిళనాడులకు ఏజెంట్లు.

సీతారామ జనరల్ స్టోర్సు,
బ్రదంపురం, సికింద్రాబాదు, బెజవాడ, మధుర

కావలెను

హిందూదేశం అంతటా, నగరాల్లోనూ, పట్టణాల్లోను, మా పాపులర్ పెన్సిళ్లకు, స్టాకిస్టులు, డిస్ట్రిబ్యూటింగ్ ఏజంట్లు కావలెను వివరాలకు
పాపులర్ పెన్సిల్ వర్క్సు,
క్విలన్, తిరువాన్కూరు.

ఆగిన బహిష్టు

అందోళన చెందకుము.

ఉపయోగింపటకిది మిక్కిలి భద్రము - మంచిది. శీఘ్రముగ గుణమిచ్చును ఏ కారణమువల్ల ఆగిన బహిష్టు దినము తిరిగి 24 గంటలలో తప్పక మొదలుపెట్టును. వెల రు 5-8-0.

మెన్సోలి స్పెషల్

వెంటనే పనిచేయును. వెల రు. 12.4.0

హెచ్చరికలు - వీనిని గర్భవతియైనప్పుడు వాడరాదు. అట్లు వాడితివో గర్భస్రావం కావచ్చును

బాటిలు ఇంగ్లీషులోనే వ్రాయుదు

Lady Doctor.
Imperial Chamber of Science
A.P.M.) P B 61, Lahore 2b (2-46

పేరొందిన
యీ ప్రాడక్టులు
ఇప్పుడు మీకు దొరకును

అల్లెన్, అండ్ హాన్ బరీస్ వారి పేటెంటు రకపు ప్రొడక్టు లన్నీటిని, ఇండియాలో యిప్పుడు మీరు కొనవచ్చును అయితే అవి యింకా మితముగానే సరఫరా చేయబడుచున్నవి. ప్రస్తుతము ఇంగ్లండునుండి మేము పంపగలిగినన్ని పంపుదున్నాము కొంతకాలము జరిగినపిమ్మట గాని మీకు కావలసినన్ని దొరుకవు. మళ్ళీ మీరు అలెన్ అండ్ హాన్ బరీస్ ప్రొడక్టులను సులభముగా కొనగలిగేవరకు యిప్పుడు దొరుకుతున్న అలెన్, అండ్ హాన్ బరీస్ వారి ప్రొడక్టులను జాగ్రతగాను పొదిమిగాను వాడుకొనవలసిన దని కోరుచున్నాము.

Allenburys

అలెన్ బరీస్ పుడ్సు - ఫీడర్సు - లిస్సెన్ - హాలిబోరేండ్, బైనిన్ అమారా - పాస్టిలెస్ - కాస్టర్ ఆయిల్.

ఈశ్వర్సు
రత్నపుదుషిలేహ్యం
సుప్రసిద్ధమందుల కొట్టు, బ్రాంచి, కోఠి, హైదరాబాదు.
ఈశ్వర్ ఫార్మసీ - లాజపతి

ప్రాథమికహక్కులు

రాజ్యాంగపరిషత్తులో చర్చ

అల్పసంఖ్యాకుల సంస్కృతిరక్షణ

[రాజ్యాంగపరిషత్తు గురువారం సమావేశంలో తిరిగి ప్రాథమికహక్కుల నివేదికను చర్చించింది చర్చ తొలి భాగం నిన్నటిపత్రికలో ప్రచురింపబడినది. శేషం ఇచట ప్రచురిస్తున్నాం]

మత ప్రచారానికీ వ్యాప్తికీ కాంగ్రెసువాదులు సుముఖులు కారని టాండన్, చెప్పినమాట పరికాదని ప్రతిఘటిస్తూ దీరేన్‌దత్ ఈసమస్య క్లిష్టంగా ఉన్నందువల్ల సలహాసంఘం చర్చించాలన్నారు. జెరోమ్‌డిసూజాకూడా అట్లే చెప్పారు.

శ్రీయుతులు అల్లురామకృష్ణశాస్త్రి, జగన్నారాయణలాల్ మున్షీగారి సవరణను బలపరిచారు

డా॥ అంబేద్కార్ సవరణను ప్రతిఘటిస్తూ ఈ విషయాన్ని ప్రాథమిక స్వత్వ నిర్ణయ ఉపసంఘం, అల్పసంఖ్యాకుల సంఘం, సలహాసంఘాలు కూలంకషంగా చర్చించియున్నారు

మున్షీగారి సవరణవల్ల వచ్చే చిక్కులను ఏకరువుపెడుతూ, 18 సంవత్సరాలలోపు అవాధాలాల బాలికలగతి ఏమవుతుందని ప్రశ్నించారు. వారిలో వాస్తవంగా శ్రద్ధతీసుకోగలిగేవారు వారికి ఎలా టిమతబోధా చెయ్యడానికి అవకాశం ఉండదు. ఇట్టి సవరణవల్ల మతాంతరులైన తల్లిదండ్రులు వారి మైనర్ బిడ్డలు పేరుకావలసివస్తోంది తల్లిదండ్రుల ఎరుక లేకుండా బిడ్డలను మతాంతరులను చెయ్యడమనేది నిషేధించినా మంచిదే. కాని తల్లిదండ్రులే మతాన్ని మార్చుకున్నప్పుడు బిడ్డలమాట ఏమౌతుంది! ఈ విషయాలన్నిటినీ ప్రాథమిక స్వత్వ నిర్ణయ ఉపసంఘం పూర్తిగా విచారించి ప్రధాన తీర్మానాన్ని తయారుచేసింది. అందువల్ల ఈ సమస్యను తిరిగి సలహా సంఘానికి పంపినందువల్ల ఎట్టి ప్రయోజనం ఉండబోదు

చర్చను ఇంతతో నిలుపుచేసి, తిరిగి ఈ వివరాన్ని సలహాసంఘ విచారణకు పంపడానికి సర్దార్ వల్లభాయ్‌పటేల్ సమ్మతించారు. ఈ విషయంపై ఉద్వేగాలు ప్రదర్శించుకున్నందువల్ల ఎట్టి ఉపయోగంలేదని పటేల్ సూచించారు. భారతదేశంలో బలాత్కారంగా సంఘమత పరివర్తనలు జరుగుతున్నట్లు అందరికీ తెలుసును దీనికి హేతువులను అన్వేషించకుండా, ఇది వెంటనే పరిష్కరించబడవలసిన సమస్య అని గ్రహిస్తే చాలును. మూడుసంఘాలు దీనిని చర్చించినమాట నిజమే. కాని ఒక సమాధానం కుదరలేదు. అందువల్ల సలహాసంఘం మరోపర్యాయం యత్నిస్తే మంచిది.

"బలవంతానగాని, ఒత్తిడివల్లగాని చెయ్యబడిన మతపరివర్తనను న్యాయశాస్త్రం అంగీకరించదు" అనే 17 వ వివరాన్ని సలహాసంఘచర్చను పరిమత్సమావేశం విడిచిపెట్టింది

అల్పసంఖ్యాకులహక్కులు

అల్పసంఖ్యాకుల సాంస్కృతిక విద్యా స్వత్వాలకు సంబంధించిన 18 వ వివరంలోని ఈ క్రింది అంశాలను సమావేశం ఆమోదించింది

"ప్రతి ప్రాంతంలోని అల్పసంఖ్యాకుల యొక్క భాష, లిపి, సభ్యతల హక్కులు రక్షింపబడాలి. ఈ హక్కుల రక్షణకు వ్యతిరేకంగాగాని హక్కులకు విరుద్ధంగాగాని ఎట్టి శాసనం ఉత్తరువు చెయ్యబడరాదు

"కులం, మతం, భాషలవల్ల అల్పసంఖ్యాకులైనవారందరికీ వారివారి ప్రాంతాలలో వారు కోరిన విద్యాలయాలను స్థాపించుటకు వారికి హక్కుంటుంది

"పాఠశాలలకు ధనసహాయం చెయ్యడంలో ప్రభుత్వం కుల మత భాషావిషయతలపై ఆధారపడి పక్షపాతం చూపరాదు"

ఈ అంశాలన్నీ పరిమత్సమావేశం ఆమోదం పొందినవి. మిగిలిన అంశాన్ని సలహాసంఘం చర్చించాలని మున్షీ ప్రతిపాదనపై పరిమత్సమావేశం విడిచిపెట్టింది. ఈ అంశం ఈ కిందివిధంగా ఉంది "ప్రభుత్వపు విద్యాలయాలలో ప్రవేశానికి కుల మత భాషావిషయతల నాధారంగా తీసుకుని ఏఅల్పసంఖ్యాకులైనవారిపట్లనూ విరుద్ధంగా పక్షపాతం చూపరాదు"

ఈ అంశం రచించబడిన అనంతరం అనేక చిక్కులున్నట్లు తెలియవచ్చిందని మున్షీ చెప్పారు.

ఈఒక్క అంశాన్నే కాక, 18 వ వివరాన్నంత నీసలహాసంఘం విచారించాలని మోహన్‌లాల్ సక్సేనా, మహావీర త్యాగి గార్లు ప్రతిపాదించారు

ఐక్యభారతసమితిలో చేరని భాగాలుండవచ్చును అట్టి భాగాలలోని అల్పసంఖ్యాకుల విషయమై సమితిలో చేరిన ప్రభుత్వాలు తెలుసుకొనగోరవచ్చును. అందువల్ల అల్పసంఖ్యాకుల విషయాన్ని పూర్తిగా వాయిదావేసి, దేశవిభజనజరగుతుందో జరగదో తేలినతరవాత సమగ్రంగా చర్చించి నిర్ణయాలు చేయవచ్చునని త్యాగి చెప్పారు. దేశవిభజన జరిగితే సమితిలో చేరని ప్రాంతాలలోని అల్పసంఖ్యాకుల హితగతులను పరిశీలించవలసిన అవసరం ఉందన్నారు సేఠ్ గోవిందదాస్ అట్టి అవసరంలేదన్నారు ఒకప్రాంతంలో ఒకేలిపి అమలులో ఉండాలని ధీరేన్‌దత్త అన్నారు అస్సాంలోని ఆటవికజాతులు రోమన్ లిపిని అభ్యాసం చేసినారనీ, తిరిగి వారిని పూర్వలిపినే అభ్యసించమనడం తగదనీ రోహిణీకుమారచౌదరీ అన్నారు. విద్యాలయాలకు ప్రభుత్వ ధనసహాయంలో వివక్షత చూపకపోతే మత ప్రాధాన్యమైన విద్యాలయాలను ప్రోత్సహించినట్లవుతుందని కూడా చెప్పారు

ఈ చర్చను చూడగా "ముందు పాకిస్థాన్‌తో వాకేంచేస్తారో చూదాం. తరవాత వారు చేసిందే మనమూ చేద్దాం" అన్న అభిప్రాయం తేలుతున్నది అని డా॥ అంబేద్కార్ వ్యాఖ్యచేశారు. అల్పసంఖ్యాకుల హక్కులనేవి నిర్వివాదమైనవనీ, ఇతరులు చేసిన దాన్ను సరించి నిర్ణయించవలసినపని లేదనీ, ఇతరులు తప్పుచేసినా మనం న్యాయమే ఆచరించాలనీకూడా చెప్పారు. ఒకవేళ మనకు సంబంధించిన అల్పసంఖ్యాకులపట్ల పరప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నట్లు తెలిస్తే ఈ విషయమై ఆ ప్రభుత్వం మన ప్రభుత్వం చర్చించి పరిష్కార విధానం అప్పుడు నిర్ణయించుకోవచ్చును.

అసలు అల్పసంఖ్యాకులు అనే మాటను నిర్వచించవలసిన అవసరం మిగిలిపోయిందని లక్ష్మీనారాయణసాహూ (ఒరిస్సా) అన్నారు

చర్చ అనంతరం మున్షీగారి సవరణ అంగీకరించబడింది పరిమత్సమావేశం నేడు ముగిసింది తిరిగి రేపు (శుక్రవారం మే 2) ఉదయం 9 గంటలకు జరుగుతుంది

రాష్ట్రంలో ఆహారపరిస్థితి

నెన్నుపురి, మే 1 ఏప్రిల్ మాసం పూర్వ పక్షంలో మద్రాసు రాష్ట్రంలో ఆహార పరిస్థితిని ప్రభుత్వం సమీక్షించినట్లు మలబారు, నీలగిరి, సేలం జిల్లాలలో బియ్యం రేషన్‌ను 12 ఔన్సులకు హెచ్చించడానికి వీలులేక పోయిందనీ ఎంతకృషి చేసినప్పటికీ చాలినంత ధాన్యపు నిలవలను చేర్చలేక పోయిందనీ తెలిసింది. అధికవృష్టివల్ల మధుర, రామ్నాడు, తిన్నెవెల్లి, మలబారు జిల్లాలలో పంటలకు స్వల్పనష్టం కలిగింది.

గుంటూరు, కర్నూలు, చిత్తూరు, రామ్నాడు జిల్లాలలో కొన్ని ప్రాంతాలలోతప్ప పంటలు బాగుగానే పండే సూచన లున్నవి.

జస్టిస్ వాడ్స్‌వర్త్

చెన్నపురి, మే 1 కేసనిసెలవుల అనంతరం జూలై 1 వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు 11 రోజుల సెలవును మంజూరుచేసి ఆపైన ఉద్యోగమునుంచి విరమించుటకు మద్రాసు హైకోర్టు జడ్జి, జస్టిస్ వాడ్స్‌వర్తుకు ప్రభుత్వం అనుమతి నిచ్చింది.

వ్యవసాయశాఖ డిప్యూటీడైరెక్టర్

జిల్లా వ్యవసాయశాఖాధికారిగా వుంటున్న శ్రీ యం. ఏ బాలకృష్ణ అయ్యర్‌ను వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరుగా ప్రభుత్వం నియమించింది

పరీక్షా ఫలితాలు

మదరాసు విశ్వవిద్యాలయం ఎం. బి., బి. ఎస్. బి. వి. ఎస్., బి ఎస్ ఎస్. పి. డిగ్రీ 1 వ భాగం పరీక్షా ఫలితాలు 3 వ తేదీ 2 గం. ప్రకటించబడును.

చక్కెర రేషను

చక్కెరరేషను గరిష్టపరిమితి సెలకు 8 పౌండులుగా ప్రభుత్వంవారు ఇపుడు నిశ్చయించియుండిరి. ఆ పరిమితి తొలగించి, కుటుంబంలో సంఖ్య ప్రకారం అంతకన్న ఎక్కువ వర్తకత గలవారికి ఎక్కువ యిచ్చుటకును, 2 సం॥ లోపు బిడ్డలకు గూడ యిచ్చుటకు ఏర్పాటుచేయుదురని తెలియుచున్నది

మిల్లుబట్టల రేషనింగు పి. గోదావరి జిల్లాలో ఏలూరు, పాలకోలు, తణుకు, అత్తిలి, తాడేపల్లిగూడెం, పర్సాపురం, రేలంగి, పెద్దాపురు, భీమవరం, ఆచంట, పెనుగొండ లందు మే 1 వ తేదీ నుండి అమలు జరగును పెద్దవారికి సాలుకి 8 గజ, బిడ్డలకు 2 గజాలు చొప్పున యిత్తురు.

హోమియోపతి డైరక్టరు

మదరాసు, మే 1 హోమియోపతి వైద్యంగూర్చి బోర్డుఆఫ్ స్టడీసువారు 1946 లో చేసిన శిపార్సుచేసిన ప్రకారం, పిదరమరు నివేదిక తయారుచేయుటకు 8 సెలవరకు హోమియోపతి డైరక్టరుగ డా॥ టి. జానకిరాంగారిని మదరాసుప్రభుత్వం వారు నియమించిరి

హిందూ ధర్మాదాయాలను ఆడిటు చేయుటకు ప్రత్యేక ఆడిటు శాఖను మదరాసు ప్రభుత్వంవారు నియమింపదలచిరి

బెంగాల్ విభజన

రాష్ట్ర హిందువుల సంపూర్ణామోదం

సురవర్దీ ప్రకటనకు సమాధానం

న్యూఢిల్లీ, మే 1 కలకత్తా భారతీయ సంఘ అధ్యక్షుడు డాక్టర్ పి యస్, బెనర్జీగా రివిధంగా ప్రకటిస్తున్నారు 'ఐక్య అవిభక్త స్వతంత్ర బెంగాల్' ప్రయోజనాలను ప్రకటిస్తూ బెంగాల్ ప్రధాని సుహ్రావర్దీ పలికిన సుభాషితాలు వినడానికి చాలా తమాషాగా ఉన్నాయి ప్రతిఫలాపేక్ష లేకుండా స్వచ్ఛందంగా, తానిచ్చిన సలహాను హిందువులు అనుసరిస్తే, 'బెంగాలులో స్వర్గధామాన్ని సృష్టిస్తానని సుహ్రావర్దీ హామీ యిచ్చాడు.

బెంగాలు విభజనకోరిక కేవలం హిందువుల నిస్పృహ ఫలితంగానే జన్మించిందని ఆయన అన్నాడు. మిగతా భారతదేశంలో సంబంధం ఉండటంవల్లనే బెంగాలు యీ దారుణ రక్తపాతానికి దుర్భరబాధలకు గురియైందని ఆయన అర్థం. ఇంతకన్నా విషపూరితమైన వంచనకు ఉదాహరణేమి కావాలి. తనయొక్క తన సహచరుల యొక్క, హింసాప్రపూరితమైన నిరంకుశ పరిపాలనే బెంగాల్ దురవస్థకు కారణమని సుహ్రావర్దీకన్నా ఎక్కువ ఎవరికీ తెలియదు.

బెంగాల్ విభజనకై పాటుపడుతున్న ఆందోళనకు, రాష్ట్రంలోని మెజారిటీ హిందువులప్రోద్బలంలేదని ఆయనవాదిస్తున్నాడు. తూర్పు పశ్చిమ బెంగాల్‌లో ప్రముఖ ప్రజాసంస్థలు, వెలువర్చిన ప్రకటనలను చూస్తే, యాదివట్టిమాసపువాదనని తేలుతుంది. అదిగాక యిటీవల అమృతబజారు పత్రిక యేర్పాటుచేసిన గాలప్ పోలులో 100 కి 93. 8 మంది విభజనకే వోటు చేశారు బెంగాల్‌పై తమప్రాబల్యాన్ని ప్రతిష్ఠించుకోవాలని ముస్లింలు పెట్టిచ్చే అభిప్రాయాలు యీ నిర్ణయాన్ని మార్చలేవు ఒక్క అధికసంఖ్యాక పవర్ణహిందువులేగాదు, నిమ్నజాతీయులుగూడా విభజనకోరుతున్నారు.

సంయుక్తనియోజకవర్గాలు వయోజన వోటింగు యీ విషయాలపై ప్రశ్నలువేస్తే, సుహ్రావర్దీ బుద్ధిపూర్వకంగా మూకీభావం వహించాడు. విభక్త భారతావనిలో అవిభక్త బెంగాల్" తన ఆశయమని అన్నాడు. భారత దేశాన్ని విభజించాలి గాని రాష్ట్రాలను విభజించగూడదని యిప్పుడు జిన్నా అంటున్నాడు ఈ పరిస్థితిలో ముస్లింలీగు ప్రవచనాలను హింగువులు పెడచెవిని పెట్టారంటే ఆశ్చర్యమేమిటి? మత వైమనస్యంచే దెబ్బతిన్న తమ ప్రాణమానవిత్తములను, విద్యాసంస్కృతులను, ఆర్థిక సాంఘిక, రాజకీయ పురోవృద్ధిని సంరక్షించుకొనేందుకు స్వతంత్ర హిందూ రాష్ట్రాన్ని బెంగాలులో సృష్టించాలని యావన్మంది బెంగాల్ హిందువులు ముక్తకంఠంతో అడుగుతున్నారు.

'బెంగాల్ విభజన తప్పదు'

—పి. ఆర్. ఠాకూర్.

న్యూఢిల్లీ, మే 1 "బెంగాలు విభజన యిక తప్పదు బెంగాలువిభజన జరిగితే షెడ్యూల్డుతరగతి ప్రజలకు శాశ్వత అధోగతిపడుతుందనే దుష్ప్రచారానికి మీరు తల ఒగ్గరాదు" అని బెంగాలు శాసనసభలో షెడ్యూల్డుతరగతి ప్రజాప్రతినిధి పి ఆర్ ఠాకూర్ యివ్వాళ వెలువర్చిన ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశాడు.

"ఈ కారణంచేత తూర్పు బెంగాలులో నివసించే షెడ్యూల్డు తరగతి ప్రజలు యే విధమైన ఆందోళన చెందనవసరం లేదు. తూర్పు బెంగాల్‌లో శాంతియుతంగా జీవితాన్ని గడపలేమని వారు తలిస్తే, పశ్చిమ బెంగాలుకు వలసరావడానికిగాను వారికి హిందూస్థాన్ తగిన సౌకర్యాలు కల్పిస్తుంది. ఒకవేళ పశ్చిమ బెంగాలుకు వలస రావడం దుస్సాధ్యమైతే, భారతదేశంలోని యితర ప్రాంతాలకు వలస వెళ్లవచ్చు. హిందూరాష్ట్రాల ప్రతినిధులతో నేను సంభాషించాను. షెడ్యూల్డు తరగతి ప్రజలపట్ల వారు చాలా సానుభూతి ప్రదర్శించారు హిందూస్థాన్, షెడ్యూల్డు తరగతి ప్రజల అండనే ఉంటుంది. ఈ లోగా మీ రందరు సుస్థిరమైన మనస్థైర్యాన్ని కలిగిఉండాలి"

బెంగాలులో హిందూస్వపరిపాలనారాష్ట్రం

బెంగాలులో హిందువులకు ప్రత్యేకంగా ఒక స్వపరిపాలనా రాష్ట్రాన్నిసృష్టించాలని కోరుకూ అందుకుగల కారణాలను వివరిస్తూ న్యూబెంగాల్ ఆసోసియేషన్‌వారు పండిట్ శ్రీప్రకాశ ఒక విజ్ఞప్తిని పంపారు

"పాకిస్థాన్ విధానంతో బెంగాలులో ప్రజాక్షేమోపాయకమైన ప్రభుత్వమే నశించింది బెంగాలోని 3 కోట్ల 50 లక్షల హిందూనివాసుల, ఆస్థిప్రాణ, మాన, సంస్కృతుల దక్కదని యీ పాకిస్థాన్ పరిపాలన ఫలితంగా తేలింది. అందుచేత మే ము బెంగాలులో స్వతంత్ర హిందూ రాష్ట్రాని కాగ్రహం కావాలంటోంది నూటికి 82 మంది హిందువులుగల పశ్చిమ బెంగాలులో నివసిస్తున్నారు ప్రెసిడెన్సీ, బర్ద్వాను డివిజన్లు, రాజాసాహి డివిజన్లు జాల్‌పైగురి డార్జిలింగు మండలాలు, దీనాజ్‌పూర్, మాల్దాలోని కొన్ని ప్రాంతాలు-వీటిని కలిపి పశ్చిమ బెంగాలులో స్వతంత్ర హిందూ రాష్ట్రాన్ని ఏర్పాటుచేయాలి. ఈ రాష్ట్ర విస్తీర్ణం 35 వేల చదరపుమైళ్లు జనాభా 2 కోట్ల 800 లక్షలు ఉంటుంది" అని ఆ విజ్ఞప్తిలో తెలియజేయబడింది.

బెంగాల్ విభజన ఫలితం భారత వినాశమే

—యూసఫ్ మెహరల్లీ

"బెంగాలు రాష్ట్రాన్ని రెండుముక్కలుగా విభజిస్తే దానిఫలితం భారత విభాగానికే దారితీస్తుంది. ప్రపంచంలో అగ్రశ్రేణికి చెందిన రాజ్యాలలో ఒకటి భారతదేశం తయారవడానికి యీ విభజన అడ్డు తగులుతుంది" అని భారత సోషలిస్టు నాయకుడు, బొంబాయి మాజీ మేయరు అయిన యూసఫ్ మెహరల్లీ ప్రకటిస్తున్నాడు.

భారతదేశం, ప్రపంచంలో గొప్పపారిశ్రామిక దేశంగా తయారవడానికి కావల్సినంత మానవశక్తి, వస్తుసంపద ఉంది, వచ్చే 10 వ సం॥రాల్లోనూ లేక యీ లోగానే భారతదేశం, ఆస్ట్రేలియా, కెనడా దేశాల మాదిరిగా పారిశ్రామికంగా అభివృద్ధి కాగలదు తన అంతరంగిక సమస్యలను భారతదేశం వెంటనే పరిష్కరించుకో గలిగితే, యీలోగానే భారతదేశం పారిశ్రామికంగా ఎక్కువ అభివృద్ధిని సాధించగలదు.

వివిధమతాలవారికి బెంగాల్ లీగు కార్యవర్గం విజ్ఞప్తి

కలకత్తా, మే 1 విషమ ఫలితాలకు గురికాకుండా బెంగాల్ రాష్ట్రాన్ని అన్ని మతాల వారు కాపాడాలని విజ్ఞప్తి చేస్తూ బెంగాల్ రాష్ట్ర ముస్లింలీగు కార్యవర్గం వారు నేటి సమావేశములో ఒక తీర్మానాన్ని ఆమోదించారు ఈ సమావేశానికి మౌలానా మహమ్మద్ అక్రంఖాన్, అధ్యక్షత వహించాడు

"ఉభయ మతాలకు (హిందూ-ముస్లిం) చెందిన ప్రముఖ వాయకులు పిస్టి సమావేశాన్ని జరిపి, విషమ ఫలితాలకు గురికాకుండా బెంగాలును కాపాడడానికి మార్గాన్వేషణచేయ వలసిన తరుణమాసన్నమైంది ఈ విషయమై సత్వర చర్యకు గడంగకపోతే యీ దురవస్థకు బెంగాలులోను కావాల్సి ఉంటుంది అందుచేత, యీ విషయమై ప్రముఖ హిందూ నాయకులతో సంప్రదించి, ఉచితమైన కార్యవిధానాన్ని నిర్ణయించాల్సిందిగా, బెంగాల్ శాసన సభ స్పీకరైన నాయాల్ అమీన్‌ను, ఆయనతోపాటు యింకా విదురునిను యీ కార్యవర్గం అభ్యర్థిస్తోంది.

గత కొలదిరోజులుగా బెంగాలు పరిస్థితి క్షీణించిపోవడాన్ని గమనించి యీ కార్యవర్గం తన సంతాపాన్ని వెలిబుచ్చుతోంది అన్నివర్గాలవారు తమ తమ వ్యక్తిగత బాధ్యతలను గుర్తెరగమని యీ కార్యవర్గం విజ్ఞప్తి చేస్తోంది భారత దేశ చరిత్రలో కల్లా అత్యంత క్లిష్ట భూయిష్ట మైన యీ సమయంలో, శాంతిసామరస్యాలతో జీవించవలసిన అవసరాన్ని నగరంలోని ముస్లింలందరికి తెలియజేసి వారికి నచ్చజెప్పవలసిందని, నగరంలోని వార్డులీగ్ కమిటీలను యీ కార్యవర్గం ఆదేశిస్తోంది" అని తీర్మానంలో ఉద్ఘాటింపబడింది

బెంగాలు భవిష్యద్రాజ్యాంగ సమస్యపై యితర మతాల ప్రతినిధులతో సమాలోచనలు జరిపేనిమిత్తం యీ కార్యవర్గం ఒక కమిటీని నియమించింది

హింసా చర్యలను పత్రికలు ప్రత్యక్షంగా ప్రోత్సహిస్తున్నవని కార్యవర్గం చే తీర్మానంలో ఆరోపణచేయబడింది

ప్రకటన

పొదిలిగ్రామంలో (నెల్లూరు జిల్లా) మా ఆంధ్ర దినపత్రిక, సచిత్రవారపత్రిక, భారతి మాసపత్రికలను వారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు శ్రీ పి. సుబ్బారావుగార్ని ది 1-5-47 నుండి మాన్యూస్ వెండరుగా నియమించియున్నాము. మేనేజరు.

మదరాసు ధరలు

మదరాసు, మే 3

పేపరు సెనగ: (581 పౌ 1-8 ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం పెషిన్ (సిల్కోటాన్సుతో సహా) కప్పు 181-0-0 193-0-0 అమ్మువారు.

పేరుసెనగనూనె. ఇంగ్లీషుకొండి (500 పౌండులది.) 1-8 పెక్కురకం

ఎక్సుపెల్లర్ (సిల్కోటాన్సుతో సహా) మదరాసు, జు 270-0-0 280-0-0.

పెంకాయనూనె 88 పౌ సుగలదిన్నా ...

అముదం పెల్లెటెలకరి ఎక్సుపెల్లరు ఇంగ్లీషుకొండి 500 పౌండులు గలది రు. 825-0-0.

పంచదార

2 అండర్ సెల్లిపప్పం రు 59-12-0

,, ఉయ్యాల్ 65-1-8

1½ అండర్ శీతానగర్ 50-8-9

బంగారు - వెండి : నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను 1-8 ఎడ్వర్డ్ బొమ్మ వెల 69-10 0 పెట్లాబంగారు తులం 107-14-0 మూసబంగారు 106 12-0 నీడు కండి తులం 100 8 (రెడి) 172 0-0 తులం కండి 1-8 1-12 6

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, మే 1:

మే 50 51/55 61 జూలై 36 37/38 37 అక్టోబరు 29 06 29 07 డిశంబరు 28 26/28.26 జనవరి 27 80/27 90 మార్చి 27 78/27 78 మే 27 38/27 88 జూలై 26 66/26 66

క్లోజింగ్ బోనస్ 18 14

అక్టోబరు (గరిష్ఠధర)
(కనిష్ఠధర)

సరిగాలేని టివరు వుపించి జాగ్రత్త!

తుంటుకుగాపనిచేయుచేని టివరువల్ల ఏర్పడ్డ రక్త మాలిన్యము, టివరకుండా రక్తము ప్రవహించునపుడు ఏ మందైనా ఎర్రని కణాలపై శీఘ్రగతిని, ప్రత్యక్షంగా పని చేయునపుడే నివారించ బడుతుంది టివర్జన్, ఆమోఘంగా చేయునదే యిది - అందుచే డాక్టర్లు - టివర్జన్ అన్ని టివర్ జబ్బులకు వాడుచుని కాబుతారు LIVERGEN

అది ఇదిగో!

కాల్‌టెక్సు ఆర్. పి. ఎం.
ప్రీమియం మోటార్ ఆయిల్

యుద్ధము గెలుచుటకు తోడ్పడిన లూబ్రికేషన్ పరిశోధనము!

యుద్ధపరిశ్రమలు, అధికమైన శీతోష్ణపరిమాణము, విరామములేని శ్రమ, వీటి కన్నిటికీ తట్టుకొనుటకు వీలుగానుండు మాదిరి కంటు కావలసియుండెను అట్టి అవసరమును తీర్చుటకు, అభివృద్ధిపరిచిన యీ రకము నూనె అత్యధికముగా శక్తికలదైనదని రుజువైనది. ఇపుడు హిందూదేశములో మొట్టమొదటి సారి, ఈ క్రొత్త లూబ్రికెంటు కేవలము మోటారు నూనెకంటె యెక్కువ విశిష్టలక్షణము కలదిగా వున్నది.

ఇపుడిది మీ కారును కాపాడుటకు సిద్ధముగా వున్నది



ఎక్కువ పవరు—బాగ్గు మిళి, బురద పూరిగా తొలగిపోయి, ప్రతిభాగము ఎక్కువ శక్తివంతముగా పనిచేయును.
ఎక్కువ ఫ్యూయల్ మైలు — పరిశుద్ధపరచు ఈ నూనె తన పనిసులభతర మొనర్చును. అందువల్ల ఎక్కువ సర్వీసు దొరుకును.
ఎక్కువ నిర్వహణపొదుపు—ఫ్యూయలు, ఆయిలును మిగల్చడం మాత్రమే కాదు మరమ్మతులను గూడ తగ్గించి ఆదాచేయును.
పేటెంటురకము నూనెల్లో యెక్కువ మిశ్రమయ మగును.
ఎక్కువ సుఖదాయకమైన డ్రయివింగు - మీ ఇంజను శుభ్రంగా వున్నప్పుడు, కారు ఎక్కువ మెత్తగాను, ఎక్కువ నమ్మకముగాను నడచును

కాల్‌టెక్సు ఇండియాకు సేవచేయునవి

CALTEX

డిస్ట్రిక్టు ఆఫీసులు.
బొంబాయి కార్‌పెక్సు హౌస్, పెర్లాక్టరోడు, పెర్లాక్టు మెన్షన్సు, పోస్టుబాక్సు 1047.
న్యూ ఢిల్లీ స్టోరీలాల్ బిల్డింగు, క్వీన్సువే, పో బా. 39
కలకత్తా యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు, 22 ఎత్తరంజాల్ అవెన్యూ.
మద్రాసు 16/17 ఆర్మీనియన్ వీధి, పోస్టుబాక్సు, పో బా 6 [illegible]

కాల్‌టెక్సు (ఇండియా) లిమిటెడ్

ఒకసారి వాడితే కొలినాస్ మీద అభిమానం ఏర్పడుతుంది కారణాలు . . .

అది చక్కగా శుభ్రపరుస్తుంది. మృదు మధురమైన దాని సుగంధ మీ వళ్ల మెదుగు చెడగొట్టకుండా వాటి సౌందర్యాన్ని వహజంగా వుంచటానికి సహాయపడుతుంది.

నోటికి కొలినాస్ రుచిగా వుంటుంది. మీ శ్వాసను సుగంధయుతంగా చేస్తుంది మీ నోటిని పరిపూర్ణంగా శుభ్రపరిచి వుత్సాహకరంగా చేస్తుంది.

వాడటానికి చౌక. కొంచెం కొలినాస్ చాలాకాలము వాడవచ్చును. బ్రష్ మీద అరంగుళం మాత్రమే మీకు కావలసింది.

కొలినాస్ వాడండి 80 దేశాల అభిమానాన్ని చూరగొన్నది

K 306 Telugu.

అమ్మకము

భారీప్రమాణములో మిగిలిపోయిన బండ్లు, 1 నుండి 4 వ తరగతివరకు కొన్నికొత్తవి. కొన్ని కొంతకాలం పనిచేసినవి—షెవ్రలెట్ ఫోర్డు, 3 టన్నుర్సు, వర్క్ షాపుబ్రేక్ డౌన్‌లారీలు, పెట్రోలు, నీళ్ల టాంకర్లు, అంబ్యులెన్సులు మొదలైనవి మద్రాసు, త్యాగరాయనగరు, సర్ గోపతి రోడుమీద, వెహికిల్సుపార్కు వద్ద 10-5-47 శనివారము ఉ. 10-30 గం.లనుండి అమ్మబడును. పాడ్ము చెల్లించి సామానులు తీసికొనిపోవలెను. మ్యాజేస్, మద్రాసు 2.



ఉబ్బసానికి తుదిమాటికి

ఉబ్బసపుమందులలో పురోహిత్ శ్వాస్ వారికి యిదొకటి మరియొకటి లేదు దానిని సేవించుటకు మొదలిడిన వెంటనే శ్లేష్మము కలుచబడి, ఊపిరాడక పోవుట కుదరి, మలబద్ధకము నివారింపబడును. తీవ్రశక్తి పొంది, క్రమముగా నూపిరితిత్తులకు పట్టుపడిపోయి, ఉబ్బసవ్యాధి పూర్తిగ నిర్మూలమగును. శ్వాసహరి సాదా (నీలపుప్యాకింగు) ఉబ్బసము, ఊపిరాడక పోవుట, ప్రొద్దుటి పూట దగ్గు, దీర్ఘరోగ్యమైనదైనను మున్నగు జానికి సరియైనదర్పును. మలబద్ధకము, పైత్యప్రకోపము మున్నగువానికి, శ్వాసహరి కాంపౌండు (ఎజ్జని ప్యాకింగు) కొనుగా పనిచేయును. 3, 6, 12 డోస్సులపైకా, క్రమముగా రూ 3-6, 5-12, 10-0కు అందరు వైద్యుల వద్దను దొరకును.

హామ్యహార్కులు,

డా॥ పురోహిత్ ఫార్మసీ,

కొల్హాపూర్

PUROHIT SHWAS HAR

DOCTOR'S DEMEDY FOR Asthma

తిరుపతి దేవస్థాన కమిటీ

తిరుపతి, ఏప్రిలు 29: తిరుపతి దేవస్థాన కమిటి సమావేశము నిన్న సర్ గోపతి నారాయణస్వామిశెట్టిగారి అధ్యక్షతన జరిగినది. కొత్తగా నియమింపబడిన సభ్యులు, హరిజన్ సభ్యులతో సహా హాజరైయుండిరి. స్థానిక హరిజనులు వారికి స్వాగతం యిచ్చిరి.

తిరుమలదేవాలయములో హరిజనులను మతించి బడికూడదని శ్రీ యస్ యస్. అనంత కృష్ణశాస్త్రిగారిచే చేయబడిన దావా, హైకోర్టులో యున్న ఇంజెంక్షన్ పిటిషను అన్నిటిని జరుపుటకు కమిషనర్ వారికి అధికారమిస్తున్ను, ఈ దావాలో దేవస్థానానికి కావలసిన యావస్తు సహాయములను ప్రభుత్వంవారు చేయవలయునని కోరుతున్ను, ప్రభుత్వంవారుకూడ ఇందులో ఒకపార్టిగా చేసిన భాగంకుడనియు, తీర్మానించారు

తిరుపతి దేవస్థాన విద్యుచ్ఛక్తి ఇలాఖాలో అనేక లోపాలు ఉన్నవిగనుక, వాటిని సరిచేయుటకుగాను విద్యుచ్ఛాఖాధికారిని నియమించి, పరిస్థితులను సరిచేయుటకు తగుసూచన సలహా ఇవ్వమని ప్రభుత్వంవారిని కోరుతూ ఒక తీర్మానం చేయబడినది.

అధిక ఆహారోత్పత్తి ఉద్యమాన్ని దేవస్థాన గ్రామాదులలో చేయుటకు, కమిటీ సభ్యులు శ్రీ వి. యస్. త్యాగరాజ ముదలియార్ కమిటీవారిచే కోరబడిరి.

అగ్నిప్రమాదము

గుంతకల్లు, ఏప్రిల్ 29: 28 మధ్యాహ్నం ఈ గ్రామ పోర్టరు లైనువద్ద కొప్పరము పుండు కూలిపోట్లగ్గు, ఆమాలీలు, ఆఫీసు జవాన్‌ల వాసస్థలము దగ్గిర అకస్మాత్తుగ నిప్పంటుకొని 16 కొట్టములు కాలిపోయినవి. దాదాపు ఐదు వేలకు పైగా నష్టమని అంచనా.

రాష్ట్రీయ ప్రాథమికోపాధ్యాయులదినము

పెనుకొండ, ఏప్రిలు 28: పెనుకొండ ఉపాధ్యాయుల సంఘమువారి ఆధ్వర్యమున నిన్న "రాష్ట్రీయప్రాథమికోపాధ్యాయులదినము" జరుపబడెను శ్రీ కె ఎస్ రామచంద్రరావుగారి నాయకత్వమున ఊరేగింపు జరుపబడెను. తర్వాతజరిగినసభలో మార్చి మొదటి రెండు నోటీలలో రాష్ట్రీయ ప్రాథమిక ఉపాధ్యాయ ఫెడరేషన్ వారిచే గావింపబడిన తీర్మానములను ఏకగ్రీవముగా ఆమోదింపబడెను.

120 డబ్బాలు కొబ్బరినూనె పట్టుకొనిరి

నెల్లూరు, ఏప్రిల్ 27: కొబ్బరినూనె డబ్బాలు 120 కావలినుంచి నెల్లూరునకు తీసుకునివచ్చి రాత్రులు అమ్ముచుండగా ఆంట్ బ్లాకుమార్కెటింగ్ పోలీసుశాఖ వారు పట్టుకొనిరి.

500 బస్తాలు బొగ్గులు, 6 లారీలమీద నెల్లూరుజిల్లానుండి మరొక జిల్లాకు ఎవరు మతి చేయుచుండగా పైశాఖవారే పట్టుకొని విచారించుచున్నారు.

నెల్లూరుజిల్లా బ్రాహ్మణమహాసభ

నెల్లూరు, ఏప్రిల్ 28: నిన్న జిల్లా బ్రాహ్మణ మహాసభ నెల్లూరు పురమందిరమున రాయప్రోలు లింగన సోమయాజులుగారి అధ్యక్షతక్రింద జరిగింది. సభకు అయిదు వేలకు పైగా ప్రతినిధులు వచ్చియుండిరి. శ్రీ తూములూరు వేంకటశివరామయ్య పంతులుగారు సభను ప్రారంభించిరి. శ్రీ జటావల్లభుల పురుషోత్తంగారు, గంభీరోపన్యాసము నొసంగిరి. సభ జరుగుచున్నది.

ఆదివాసి వేసంగి పాఠశాల

మే 4 వ తేదీనుండి ఆదివాసి వేసంగి పాఠశాల నిడదవోలులో ప్రారంభింపబడును శ్రీ పుసులూరి కోదండరామయ్య ప్రారంభించెదరు

శ్రీ జన్నెలకంటి రాఘవయ్యగారు అధ్యక్షత వహించెదరు.

హరిజనవిద్యార్థులను గురించి ప్రభుత్వం హెచ్చరిక

చెన్నపురి, ఏప్రిల్ 30: కొన్ని విద్యాలయాలలో హరిజన విద్యార్థులను ఉపాధ్యాయులు నిరుత్సాహపరుస్తున్నారనీ, నిందాపూర్వకంగా మాట్లాడుతున్నారనీ కొన్ని ఫిర్యాదులు చేరినట్లు ప్రభుత్వం ప్రకటిస్తున్నది విద్యార్థినిగతి గృహాలలో హరిజనులకు ప్రవేశమియ్యవలెనేదనీ, ఇచ్చినప్పటికీ ఇతరులతో సమానంగా వారిని ఆదరించడంలేదనీకూడా తెలుస్తున్నది. అట్టివారిపై ప్రభుత్వం హరిజన మృత్యాధికారశాసనంకింద చర్యతీసుకోగలదని హెచ్చరిస్తున్నది.

జీతాలవృద్ధి

స్థానికసంస్థలందున్న ఉద్యోగులకు 1947 జనవరి 1 వ తేదీనుండి ప్రభుత్వ మంత్రివర్గ ఉపసంఘం సిఫారసుల ప్రకారం వేతనాభివృద్ధి యివ్వవలసిందిగా మదరాసు ప్రభుత్వంవారు ఉత్తరువు చేసిరి.

తూర్పు కోస్తా సహకారుల మహాసభ

నూతనగృహముల నిర్మాణమును గురించి తీర్మానము

రాజమండ్రి, ఏప్రిల్ 28: విశాఖపట్టణము, తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణాగుంటూరుజిల్లాల హోలుసేలుస్టోర్సు, సెంట్రలు బ్యాంకులు, మార్కెటింగు సొసయిటీలు, ప్రయిమరీస్టోర్సు, గృహనిర్మాణసొసయిటీల ప్రతినిధుల మహాసభ, ఏప్రిల్ 27 తేదిని, రాజమండ్రి గవర్నమెంటు ఆర్టుసుకాలేజిహాలులో, కో ఆపరేటివు జాయింటురిజిస్ట్రారు రావుబహద్దరు కె. సుబ్రహ్మణ్యము జాయిదు గారి అధ్యక్షతక్రింద జరిగెను.

ఈ అయిదు జిల్లాల డిప్యూటీ రిజిస్ట్రారులుకూడ సభకు విచ్చేసిరి.

ఇంట్లసమస్యనుగురించియు, రూరల్ బ్యాంకుల అభివృద్ధినిగురించియు, హోలుసేలు ప్రావిన్సియల్ స్టోర్సు ఏర్పాటును గురించియు, రయితుకు కావలసిన ఎరువులు, సామానులు ఏసంస్థద్వారా సప్లయి చేయవలసిన అగత్యమును గురించియు సభవారు చర్చించిరి.

శ్రీ డి. శ్రీమన్నారాయణ చౌదరిగారు, శ్రీనరసింహదేవర సత్యనారాయణగారు, కృష్ణాజిల్లా హోలుసేలుస్టోర్సు కార్యదర్శిగారు, తదితరులు చర్చలలో పాల్గొనిరి.

నీలయివచోటులెల్లప్రూరల్ బ్యాంకులను పెట్టమనియు, నూతన గృహనిర్మాణమునకు దొరతనమువారు అనుకూలముగా నున్నారనియు, యీఅవకాశములనుతీసికొని గృహనిర్మాణ సొసయిటీలవారు గట్టిగా పనిచేయవలెననియు, హోలుసేలు ప్రావిన్సియల్ స్టోర్సు స్థాపించమనియు కో-ఆపరేటివు సంఘములద్వారా ఎరువులను, రైతుకు కావలసిన పనిముటను కొన్నివరకులకు బడిసప్లయి చేయించమనియు సభవారు తీర్మానించిరి.

(స్వ. వి)

రాజమండ్రి అగ్నిప్రమాదం

రాజమండ్రి, ఏప్రిల్ 28 రాజమండ్రి అగ్నిప్రమాద సందర్భమున ఏర్పడిన రిలీఫ్ కమిటీవారు 27 తేదీ సాయంకాలము, మ్యూజియమహాలులో సబకలెక్టరు శ్రీ వి. వెంకటరత్నంనాయుడుగారి అధ్యక్షతక్రింద సమావేశమై ఆహారము, బట్టలు, సామ్మునూలు, తాత్కాలికబసల ఏర్పాటులను చేయుటకు ఉపసంఘముల నియమించిరి. ఇట్టిఅగ్నిప్రమాదములు రాకుండ కాలిపోయిన పేటలను చక్కగా తీర్చికట్టుటకు ప్లానులనుతయారుచేయుటకు ప్లానింగు సబకమిటీనికూడ ఏర్పాటుచేసిరి.

అగ్నిప్రమాదమునకు లోనైన ప్రజలకు సేవచేయుటలో రాజమండ్రి విద్యార్థులు, రాజమండ్రి యువజనకాంగ్రెసు, గౌతమీ జీవకారుణ్య సంఘమువారు తోడ్పడుచున్నవి. ఇతర పార్టీలకు చెందిన యువజనసంఘములుకూడ ఎక్కువగా శ్రద్ధవహించి పనిచేయుచున్నవి. (స్వ వి)

అఖిల హైదరాబాదు ట్రేడుయూనియన్ కాంగ్రెసు

అఖిల హైదరాబాదు ట్రేడుయూనియన్ కాంగ్రెసుయొక్క రెండవ సమావేశమును జూన్ నెలలో జరుపుటకు ఏర్పాట్లు జరుగుచున్నవి.

ఎయిరోక్లబ్బు

కొంతకాలము క్రిందట మూతబడిన ఎయిరోక్లబ్బు (విమానక్లబ్బు) మరలమొదలైనది. బేగంపేట విమానశ్రయమును విస్తీర్ణము గావింపబడునని తెలియుచున్నది. 2 ఆవ్రోరు విమానములను, (రు 15 వేలు) వలె మంది కి సరిపోవునట్టి 20 లక్షలు ఖరీదుచేయునట్టి రెండు ఆమెరికను విమానములకు ప్రభుత్వం ఆర్డరు యిచ్చినట్లు తెలియుచున్నది.

పోలీసుకాన్స్టేబులుపై తుపాకి కాల్పులు

ఉస్మానియా హాస్పిటలు దగ్గర కాపలామీదనున్న పోలీసుమహబ్బీదీను-మోమీనను ఆగి, హాస్పటలులోకు మీద పోనీయ్యనందులకు ఇరవరకు పి డబ్ల్యు డి శాఖామంత్రిగా నుండిన నవాబు అలీ నావజంగుబహదూరుగారి కుమారుడు ఫర్ఖుండ్ అలీ పిస్తోలుతో కాన్స్టేబులుపై కాల్చెనని, కాన్స్టేబిలు తత్కారణముగా మరణించెనని ఫర్ఖుండ్ అలీ వెంటనే అరెస్టు చేయబడెనని తెలియవచ్చినది.

నిన్న నగర ప్రధాన మేజస్ట్రేటు దగ్గర నిందితుని తరఫున జామీను దరఖాస్తు పెట్టబడినది. కాని మేజస్ట్రేటు జామీను పై విడుదలనీయ నిరాకరించెను

9 తులమంది-13 తులమేనుకాగ్రులు

హైదరాబాదు నగర జనసంఖ్య — 9 లక్షలు—కాని మేనుకాగ్రుల ప్రకారం 13 లక్షలు.

మద్రాసులో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సభ

కార్యదర్శి ప్రకటన

బెజవాడ, ఏప్రిల్ 29 ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కందుల ఓబులరెడ్డిగారు ఈ కింది ప్రకటన చేసున్నారు. రాష్ట్రకాంగ్రెస్ కమిటీ ఇటీవల నిడుబ్రోలులో సమావేశమై సర్వసభ్య సమావేశాన్ని జూన్ నెలలో మద్రాసులోగాని, విశాఖపట్నంలోగాని జరపడానికి నిర్ణయించింది. మద్రాసు, విశాఖపట్నం కాంగ్రెస్ కమిటీలు రెండూ ఆహ్వానాన్ని పంపినవి. ఉత్తరోత్తరా విశాఖపట్నం కాంగ్రెస్‌వారు తమ ఆహ్వానాన్ని ఉపసంహరించుకున్నారుకాబట్టి, ఈ సమావేశం మద్రాసులోనే జరుగుతుందన్నమాట సరిగా ఏ తేదీన జరిగేదీ వివరాలను తర్వాత ప్రకటిస్తాను.

జూన్ నెలవరకూ గడువు చిక్కింది కాబట్టి, ప్రైమరీ కమిటీలు తమ తరఫున ప్రతినిధులను మే 15 వ తేదీ లోపుగా ఎన్నుకోవలసివున్నది. కాంగ్రెస్ కమిటీలన్నీ త్వరత్వరగా తమ ప్రతినిధుల జాబితాలను పంపాలి. మే 15-వ తేదీకిమించి గడువు ఇవ్వడం అసంభవం. గ్రామసంఘాలు సాధ్యమైనంత త్వరలో ఏర్పడి ప్రతినిధులను సమావేశానికి పంపాలి"

హైదరాబాద్ వార్తలు

కస్తూరిబా శిక్షణ కేంద్ర ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఏప్రిల్ 29

ఈనెల 27 వ తేదీన బీగంపేటలోని ఖాదీ విద్యాలయమునందు కస్తూరిబాశిక్షణ కేంద్రముయొక్క ప్రారంభోత్సవము జరిగినది. 20 మంది స్త్రీలు శిక్షణపొందుటకు వచ్చిరి. శ్రీమతి తారాబాయిగారు ప్రారంభోత్సవ మొనర్చిరి. స్వామి రామానంద తీర్థ త్రియుతులు బూర్వుల రామకృష్ణారావు, రామకృష్ణధూత్, అందు రామచంద్రరావు, హరిశ్చంద్రపెడా మున్నగు ప్రముఖులు ఉత్సవములో పాల్గొనిరి.

హైదరాబాదు కస్తూరిబా ధర్మనిధి ఏజంటు శ్రీమతి జ్ఞానకుమారిగారు కృతజ్ఞతా వందనము లర్పించిరి.

యాద్గిరిలో హిందూమునల్మాను కొట్లాట

గుల్బర్గాజిల్లాకు సంబంధించిన యాద్గిరిలో బసవజయంతి సందర్భములో హిందూముసల్మాను కొట్లాట జరిగినట్లును, అందులో ఒకనిస్థితి చాల ప్రమాదస్థితిలో ఉన్నట్లును తెలియవచ్చినది.

నిర్బంధ ప్రాథమిక విద్య

వచ్చే జూనునుండి నిజాం ప్రభుత్వమువారు హైదరాబాదు సికిందరాబాదులలోను, జిల్లాపట్టణములలోను, ఒకటి రెండు గ్రామములలోను ప్రాథమికవిద్యను నిర్బంధ మొనర్చబోవుచున్నారనియు, దీనికొరకు పదిలక్షల రూపాయల ప్రభుత్వము విద్యాశాఖవారి కిచ్చిరనియు ప్రభుత్వము ప్రకటించినది.

పేకమీషను-ప్రభుత్వోద్యోగులు

పేకమీషనువారి సిఫారసులు వచ్చునంతవరకు ఆగక యీ మధ్యకాలములో తక్కువ జీతగాండ్లకు తాత్కాలికముగా జీతములు హెచ్చించెదరని తెలియవచ్చినది.

కట్టెల కరువు

నెల్లూరులో కట్టెలకరువు ఎక్కువగా యున్నది.

ఆంధ్రసేవాదళ శిక్షణ శిబిరం

ఆంధ్రరాష్ట్ర సేవాదళ శిక్షణశిబిర అభ్యర్థులంతా ఏప్రిల్ 27 న తర్లాకొండకు యాత్రచేశారు కొండప్రజల ఆతిథ్యాన్ని పొంది సాయంకాలానికి తిరిగి శిబిరానికి చేరుకొన్నారు.

బెజవాడ కంపౌండర్సు సంఘం

ఏప్రిల్ 27 వ తేదీన జరిగిన వార్షిక సాధారణ సమావేశములో శ్రీమతి డాక్టరు కె. అన్నపూర్ణంబగారిని అధ్యక్షులుగాను, శ్రీ యం. వి. బి. సాగర్‌గారిని కార్యదర్శిగాను ఎన్నుకుని ప్రభుత్వంవారు తలపెట్టచున్న గ్రామవైద్యుల స్కీమునందు ప్రస్తుతము రిజిస్టర్డు అల్లోపతివైద్యులవద్ద పనిచేయు కంపౌండర్లకు కూడా అవకాశము గలిగించవలసినదిగా కోరుచూ తీర్మానించిరి.

పూనా ఆంధ్ర సంఘము

పూనా, ఏప్రిల్ 23 నేటి సాయంకాలము శ్రీ వి. సుబ్బారావుగారి అధ్యక్షతను ఆంధ్ర అశోకవనము, ఆచంట శేషమాంబ తెలుగు గ్రంథాలయము జరిగింది. ఆంధ్రదళ జరిగినది.

యీ సభలో శ్రీ ఘంటాగ్యాగారు "ఆంధ్ర కవిత్వములో ప్రాంతీయ పోకడలు" గురించి ఉపన్యసించిరి

కావలెను

హైదరాబాదు (దక్కన్), మహాబూబ్‌నగర్ జిల్లా, జటప్రోలు సంస్థానములోని స్టేట్ హాస్పిటలుకు, ఏ వయసువారైనా, అర్హత కలిగిన ఒక కాంపౌండరు, ఒక వాక్సినేటరు కావలెను. కావలసిన కనీస జీతము తెలియపరచుచు దరఖాస్తులు దిగువ అడ్రెసుకు పంపుకొనుడు

మెడికల్ ఆఫీసరు,

కొల్లాపురం, మర్యకొండ పోస్టు.

(కర్నూలు జిల్లా.)

నోటీసు

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా సెంట్రల్ ఆఫీసు, బొంబాయి.

18—4—1947.

బ్యాంకు తాలూకు షేరు రిజిస్టర్లు 6-6-1947 నుండి 30-6-47 వరకు (రెండురోజులు సహా) మూసివుంచబడి, ట్రాన్సఫరుల రిజిస్ట్రేషను నిలిపివేయబడునని యిందుమూలముగా తెలియజేయడమయినది.

సి. డి. దేశముఖ్,

గవర్నరు.

టెండరు

డివిజనల్ ఇంజనీరువారి ఆఫీసు

హైవేసు, నెల్లూరు డివిజన్, నెల్లూరు

ఇందుమూలమున తెలియపరచునదేమనగా 1947-48 సంవత్సరపు నెల్లూరు జిల్లాబోర్డు రోడ్డు మెయింటెనెన్సు పనులకుగాను రిజిస్టర్డు కంట్రాక్టర్లు తమ టెండర్లను సీలుచేయబడిన కవర్లలో నెల్లూరు హైవేసు డివిజను ఇంజనీరువారి ఆఫీసుకు 1947-వ సంవత్సరం మేనెల 10-వ తేది శనివారము సాయంత్రము 5 గంటల లోపల చేరునట్లు పంపుకొనవలయును. సదరు టెండర్లను 1947-వ సం॥ మేనెల 11-వ ఆదివారము ఉదయము 7 గంటలనుండి విప్పబడును. పూర్తి వివరములు విపులమైన టెండరు నోటీసులో కలవు. ఆ టెండరు నోటీసు నెల్లూరు హైవేసు ఇంజనీయరింగు శాఖకు సంబంధించిన కచ్చేరిలో పైనను దొరకును

సి హెచ్. మాధవరావు,

డివిజనల్ ఇంజనీరు, హైవేసు, నెల్లూరు.

టెండరు

రీయిన్‌ఫోర్సుడు సిమెంటుకాంక్రీటు పనికి ఉపయోగపడే 3/8" మొందలు 3/4" వరకు గ్రేడు కలిగిన, పరిశుభ్రమైన, గట్టి వల్లరాయి 1947-1948 సంవత్సరమునకు, పల్లవరంనుండి విల్లివాకం రైల్వే స్టేషనుద్వారా డెలివరి చేయుటకు 1947-వ సంవత్సరము మే 10-వ తారీఖు శనివారం మధ్యాహ్నం 12 గంటలవరకు ఎం. & ఎస్. ఎం. రైల్వే చీఫ్ ఇంజనీరు మద్రాసువారిచే సీల్డు టెండర్లు తీసుకొనబడును.

వారానికి సుమారు 2,500 ఘన పుటడుగులు కావలయును.

సెట్టు 1-కి రు. 5/- లు చెల్లించి, దరఖాస్తు పెట్టినచో టెండరు ఫారములు, ఇతర డాక్యుమెంట్లు యివ్వబడును.

టెండరు 1-కి రు. 500/-లు చొప్పున నగదుగా సొమ్ము ముందుగా చెల్లించవలెను.

బహిష్టు యే కారణంవల్ల 4, 5 నెలల నుంచీ గూడ ఆగిపోయినప్పటికీ, "రాజా ప్రదర్తక్" మందు వాడితే వెంటనే సులభంగా ప్రారంభమౌతుంది నిరపాయమైనది. ఖరీదు రు. 2-8-0 పోస్టేజి అ 12 ణ సంతాన నిగ్రహానికి "గర్భధారావతి" ఖరీదు రు 2/-ణ. పోస్టేజి అ 12 ణ. అన్ని రకాల కుసుమ, తెలుపుకు "సేట్ ప్రదరాంతక్" శ్రేష్ఠమైంది వెంటనే 3-8-0 పోస్టేజి అ 12 ణ

Calcutta Ayurved Pharmacy, (A)

163-1 Cornwallis Street, Calcutta-6.

ప్రకటన

గడియారాలు, రేడియోలు, ఎలక్ట్రిక్ సామాన్లకు ఇండియాలో మేము MAC-TOB CORPORATION (INDIA) LIMITED, వారి సోల్ డిస్ట్రిబ్యూటర్లుగా నియమింపబడినామని తెలుపుటకు సంతసించుచున్నాము. ప్రాతినిధ్యము లేని చోట్ల ప్రతినిధులు కావలెను.

B. M GANDHI & CO,

Ebrahim Mansion,

Kalbadevi Road, Bombay2.

శాక్రైన్ టాబ్లెట్లు "ఎస్టీ బ్రాండ్"

మా క్రొత్త మెషినరీ, తాజా పరకులు, రాకడంతో ½ గ్రేయిను తూకం కలిగిన 100, 200, 500, 10,000 మాత్రలు కలిగిన సీసాలలో పైటాబ్లెట్లు సప్లయి చేయగల పరిస్థితిలో వున్నాము. ఇకనుంచి ఎట్టి ఆటంకాలూ లేకుండా మా రెగ్యులర్ ఖాతాదార్లకు సప్లయి చేయగలము.

మీ ఎంక్వైరీలను పంపుము.

TABLETS LTD,

POST BOX NO 67,

MADRAS

వేలము అమ్మకము

మద్రాసులోని డి. ఆర్. సి. (డి) వారి యిన్‌స్పెక్షనులక్రింద విశాఖపట్టణములో యీక్రింది వేలము అమ్మకపు కార్యక్రమము ప్రకటించబడినది. వివరాల జాబితాలు పంచిపెట్టబడినవి.

విశాఖపట్టణము పోర్టు— ది 7-5-47 ఉదయం 11 గంటలకు. ...	మిగిలిపోయిన టెలిగ్రాఫ్ స్థంభాలు, కాండ్ల కార్గో లైటరులు.
ఆర్. ఎ. ఎఫ్. సైట్, విశాఖపట్టణము ఏరోడ్రోం 5-5-47 ఉ॥10x0....	ఏరోస్క్రూపు, పెద్దమిత్తములలో టెక్నికల్ మరియు జాన్ టెక్నికల్ బండ్లు, చెవర్లెట్, ఫోర్డు 3 టన్నులరులు, 30 cwt. 15 cwt. జీపు కిల్సు, అంబులెన్సులు, జీపులు, టాక్టర్లు, మోటారుసైకిళ్లు వగైరాలు.
ఎస్ టి.డి. విశాఖపట్టణము — 6-5-47 ఉదయం 10 గంటలకు. ...	కాల్వేజి స్టోరులు టెంటేజి, ఏరోస్క్రూపు, సీపాలు, కంటెయినరులు, యు. ఎస్. క్లోదింగు-ఇంకా కొన్ని ఎం టి. వెహికిల్సు.
జి.ఇ. విశాఖపట్టణము పోర్టు—7-5-47 ఉదయం 10 గంటలకు. ...	భారీమిత్తములో కాలి నిమెట్టుసంచులు.

జక్రయ సన్సు లిమిటెడ్, వేలముదారులు, మద్రాసు.

ప్రోగ్రాం మార్పు

గొప్ప సాహసపుపనులు, నవ్వుపుట్టించే హాస్యములు

ప్రొఫెసర్ విశ్వనాథరావు

పరశురాం

లయన్ సర్కస్



రోజూ 2 ఆటలు సాయంత్రం 6 గంటలకు రాత్రి 9-30 గంటలకు

ఎస్. ఐ. ఎ. ఎ. గ్రౌండ్సు

(మూర్‌మార్కెట్ వెనుక)

ఆశాభంగము నొందకుండ ముందుగనే టిక్కెట్లను కొనండి.

దాదాపు 68 సంవత్సరాల పేరు పొందిన

రాణిమార్కు పెంకులు



మాత్రమే వాడండి

మీ ఇంటికప్పు భద్రంగా ఉండుటకు

పూర్తి వివరములకు

కాలికట్ టైల్ కంపెనీ

పెరోక్ (దక్షిణమలబార్)

అన్ని చోటను దొరుకుతుంది కనుక.

దీనితో ప్రపంచం మీ వద్దనే వుంటుంది

Airmec

ఎయిర్‌మెక్ రేడియోలు

మాడల్ ATS 535 W రు 475 | మాడల్ ATS 536 W రు. 495

మద్రాసు ప్రెసిడెన్సీ, తిరువాన్కూరు, కొచ్చిన్, హైద్రాబాదు సంస్థానములకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు

మెసర్సు మైసూరు ఎయిర్‌మెక్ లిమిటెడ్, 18 అంగప్పనాయక్ వీధి, జి. టి. మదరాసు.

మైసూరు ఎయిర్‌మెక్ లిమిటెడ్.

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No 7, Khambu Chetty Street G. T., Madras